నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 11 నవంబర్ 2023 : పేజీలు 11


## ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్ ప్రారంభించిన సిఎం

**- అనంతరం ముఖ్యమంత్రికి ఘన విడ్కోలు..**



**వేంపల్లె మేజర్ న్యూస్:**మండల పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్ ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన ఉప ముఖ్యమంత్రి, మైనారిటీశాఖ మంత్రి ఎస్బి అంజాద్ బాషా, జిల్లా ఇంఛార్జి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, కలెక్టర్ వి.విజయ రామరాజు, డిఐజి శెంథిల్ కుమార్, ఎస్పీ సిద్ధార్థ్ కౌసల్, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, ఎంపిటిసి గంగ రత్నమ్మ, సర్పంచ్ నాగమ్మ, ఆయా పోలీసు అధికారులతో కలిసి ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్ మరియు జమ్మలమడుగు పోలీసు స్టేషన్ లను ప్రారంభించారు. దాదాపు రూ. 1.75 కోట్లతో ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్,

మిగతా 2లో

## గిరిజన గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్సాలోమ్**

తంబళ్లపల్లె,మేజర్ న్యూస్,నవంబర్ 10: తంబళ్లపల్లె మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను గత ప్రిన్సిపాల్ భ్రెస్టు పట్టించారని మరి ఇంత అన్యాయమా అని దీనిని గాడిలో పెట్టాలని గురుకుల ఇంచార్జ్ కృష్ణమూర్తిని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్సాలోమ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన గిరిజన గురుకుల పాఠశాలను ఎంఈఓ త్యాగరాజు తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల విద్యా బోధనపై ఆరా తీసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు భోజన వసతి పై విద్యార్థులను ప్రశ్నించగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ భోజన వసతి సక్రమంగా నీళ్ళుచేయలేదని సమస్యలపై స్పందించలేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వంట నిర్వాహకులు ప్రశ్నించగా వంట సరుకుల ఉగాదికి తాళం వేసుకొని సకాలంలో హాజరు కాకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండలేకపోయామన్నారు. ఈ మధ్యకాలంలో గురుకులానికి వచ్చిన కృష్ణమూర్తి తమకు సకాలంలో భోజన వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంపై జిల్లా అధికారి తీవ్రంగా స్పందించి గత ప్రిన్సిపాల్ నిర్వాకం పై ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని తెలిపారు. పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ లేకపోవడంతో విద్యార్థుల వెనుకబాటు తనం గుర్తించి ఎంఈఓ త్యాగరాజు హై స్కూల్ టీచర్ సురేంద్రనాయక్ ను ఒప్పించి విరామ సమయంలో విద్యా బోధనకు సహకరించినట్లు విద్యార్థులు తెలిపారు. విద్యార్థుల సమస్యపై స్పందించిన ఎంఈఓ త్యాగరాజు, టీచర్ సురేంద్ర నాయకులను ఆయన ప్రసంశించి పాఠశాలలో ఇంగ్లీష్ మరియు ఫిజికల్ సైన్స్

మిగతా 2లో



### జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను

## విజయవంతం చేయండి

**-డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు**

**-ఐదు అంశాలలో ఐదు స్థాయిలలో పోటీలు**

**-జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 15 నుంచి జనవరి 26 వరకు అన్నమయ్య జిల్లాలో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుండి ముఖ్యమంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శులు రేవు ముత్యాలరాజు మరియు ప్రద్యుమ్న పిఎస్ లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 15 నుంచి ప్రారంభించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాల్సిన తీరుపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో ఐదు స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో గ్రామ/వార్డు స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఐదు అంశాలలో క్రీడలు నిర్వహిస్తారని ఇందులో క్రికెట్,

మిగతా 2లో

## బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు..జగన్ విధ్వంసకుడు

**- కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్ తెలుగు భాష నేర్చుకొని, నిఘంటువును రచించి, వేమన పద్యాలు సేకరించి తెలుగు భాషోద్ధారకుడు అవగా..తెలుగువాడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలుగు భాష విధ్వంసకుడిగా తయారు కావడం దురదృష్టకరమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. సర్ సిపి బ్రౌన్ 225 వ జయంతి సందర్భంగా ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బ్రౌన్ దొర ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున భారత్ లో అధికారిగా ఉంటూ తెలుగుభాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు భాష ప్రొఫెసర్ గా పని చేశారని తెలిపారు. అంతేకాకుండా ఆయన జ్ఞాపకార్థంగా కడపలో ఏర్పాటైన బ్రౌన్ గ్రంధాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 6.87 కోట్లు మంజూరు చేసినప్పటికీ 28 నెలలైన నిధులు విడుదల కాకపోవడం శోచనీయమన్నారు. ప్రపంచ దేశాల్లోని ఆయా రాష్ట్రాలు తమ మాతృ భాషలను కాపాడుకొంటున్నాయని, జగన్ ప్రభుత్వం తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం చారిత్రక తప్పిదమని తులసిరెడ్డి పేర్కొన్నారు. బ్రౌన్ జయంతిని పురస్కరించుకొని గ్రంధాలయానికి నిధులు విడుదల చేయాలని, అలాగే పాఠశాల



మిగతా 2లో

## హార్సిలీహిల్స్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో విద్యార్థులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మదనపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల డాక్టర్ అనీబీసెంటు రేంజర్ టీం హార్సిలీహిల్స్ లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ సెంటర్ లో శకుంతలమ్మ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా హిల్స్‌లోని గంగోత్రి దగ్గర ప్లాస్టిక్ శుభ్రం చేయటం, మొక్కలు నాటడం, వర్షాలు పడుతుండటం వలన విత్తన బంతులు చల్లడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శకుంతలమ్మ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ రేంజర్స్ శాంతి ప్రచారకులుగా ప్రపంచ శాంతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రేంజర్ టీం లీడర్ జె. మోహన వల్లి , విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు అట్లూరు హైస్కూల్ విద్యార్థులు



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వివిధ జిల్లాజట్ల కు స్థానిక అట్లూర్ జిల్లాపరిషత్ హై స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. గుంటూరు లో జరిగే రాష్ట్రస్థాయి మాల్కంబ్ అండర్-14 జట్టు కు వేణుగోపాల్ అండర్ 17 జట్టుకు హరిచరన్ అలాగే బాలికల అండర్-17 జట్టుకు స్వాతి లక్ష్మి, ఈ నెల 19 న నంద్యాల లో జరిగే బేస్ బాల్ అండర్-14 జట్టుకు కృష్ణ హేమంత్, నెట్బాల్ అండర్-14జట్టు కు జస్వంత్‌లు ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి యీ ఎంపికల పట్ల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్ యాదవ్ ఉపాధ్యాయబ్రుందము విద్యాధర్ ,వెంకటసుబ్బయ్య,శ్రీదేవి,అయ్యవారప్ప, వెంకటేష్, గౌరీశంకర్,చంద్రకళ,ఇందిరా, వెంకటలక్ష్మి, తులసి, బాబు మరియు విద్య కమిటీ సభ్యులు హర్షము వ్యక్తం చేశారు.

# విద్యార్థుల యువత భవిష్యత్తుకు జగనన్న తీసుకున్నటువంటి చర్యలు భేష్

**-వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి**



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** నేటి విద్యార్థులే రేపటి భావి భారత నిర్మాతలు అని వారి భవిష్యత్తుకు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు వారి తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య విధానం పై తీసుకున్నటువంటి చర్యలు అమోఘమని రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకుడు వి.రామ్ లక్ష్మణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జిల్లాలో జరిగినటువంటి పులివెందులలో ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో బాగంగా జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,వైఎస్ మనోహర్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పులివెందుల శిల్పారామంలో ప్రత్యేకంగా కలిసి విద్యావిధానంలో మార్పులు తీసుకొని వచ్చి అదే విధంగా విద్యార్థుల యువత భవిష్యత్తు కోసం మీరు తీసుకున్నటువంటి చర్యలు అందుకు నిదర్శనమని ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి పార్టీ లో చాలా చురుగ్గా పాల్గొంటూ ఆయన సేవలను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ,వైఎస్ మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రికి తెలియజేయగా ముఖ్యమంత్రి రామ్ లక్ష్మణ్ రెడ్డి నీ అభినందించడం జరిగింది.

# రీ సర్వే స్వమిత్వ రైతులతో సమావేశం



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలం అగ్రహారం గ్రామ పరిధిలోని రైతులకు రీ సర్వే స్వమిత్వ పై తాసిల్దార్ ధనుంజయులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ ప్రభుత్వ పాలనలో రైతుల సంక్షేమానికి డ్రోన్ల ద్వారా రి సర్వే జరిగిందని భూముల సరిహద్దులలో సర్వే నంబర్లలో ఎలాంటి వివాదాలు లేకుండా ఉండుటకు ఈ చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు రైతులకు సంబంధించిన సమస్యలు ఉంటే వాటిని గ్రామ సచివాలయంలో వీఆర్వో సర్వేయర్ అందుబాటులో ఉంటారని వారి దృష్టికి తీసుకెళ్లాలని ధనుంజయులుతెలిపారు. ఈ సమావేశంలో రి సర్వే డిటి సుబ్రహ్మణ్యం, వీఆర్వో ముని కౌశిక్, పంచాయతీ కార్యదర్శి గంగాదేవి, సచివాల సర్వేయర్లు సచివాల సిబ్బంది మరియు నాయకులు ఎంపీటీసీ అమర్నాథ్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# బీసీ డీఈ ఆధ్వర్యంలో విద్యార్థుల మాక్ పార్లిమెంట్

**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో గల పెదరంగాపురం లో ఉన్న అప్పర్ ప్రైమరీ గవర్నమెంట్ స్కూల్లో బోర్డ్ ఆఫ్ కమిటీ డెవలప్మెంట్ త్రో ఎడ్యుకేషన టీం విద్యార్థులలో సమాచార నైపుణ్యాలు మరియు వేదిక భయం మరియు ఇతర అంశాలలో ప్రతిభ కనబరచాలనే ఉద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాఠశాల యాజమాన్యంతో కలిసి విద్యార్థులకు మాక్ పార్లిమెంట్ నిర్వహించారు. పిల్లల అద్భుతంగా ప్రదర్శన చేశారు. బిసిడి ఈటీం అండ్ ఇంచార్జ్, జేఎన్టీయూ సిఎస్ఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డా.జి. మురళి మరియు జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి మరియు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సూర్యనారాయణ రెడ్డి బిసిడిఈ టీంను అభినందిస్తూ తమ కళాశాల విద్యార్థులు అకాడమిక్స్ లోనే కాకుండా సోషల్ సర్వీస్, ఇతర యాక్టివిటీస్ లో కూడా ఉత్సాహంగా పాల్గొంటారని తెలియజేశారు.






# ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్ ప్రారంభించిన సిఎం

**(మొదటి పేజీ తరువాయి)**రూ. 2.75 కోట్లతో జమ్మలమడుగు పోలీసు స్టేషన్ లు అధునాతన భవనాలతో నిర్మితమయ్యాయి. అలాగే ఇడుపులపాయలోని నెమళ్ల పార్కులో వేముల మండలం ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు**

ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్ రెండు రోజుల జిల్లా పర్యటన






ముగించుకుని తిరిగి గన్నవరం వెళ్లేందుకు శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ఇడుపులపాయ హెలిప్యాడ్ నుండి కడప విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రికి ప్రజాప్రతి నిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, ఉప ముఖ్యమంత్రి ఎస్బీ అంజాద్ బాషా, ఇంఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ కడప విమానాశ్రయంకు వెళ్లారు. ఈ సందర్భంగా ఇడుపులపాయ హెలిప్యాడ్ వద్ద ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్.రఘురామిరెడ్డి, సుధీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, శిక్షణ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ మదీన దస్తగిరి, నాయకులు తదితరులు ముఖ్య మంత్రికి వీడ్కోలు పలికారు.




# విజయవంతం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**బ్యాట్మింటన్, వాలీబాల్, కబడ్డీ మరియు ఖోఖో క్రీడలలో 15 సంవత్సరాలు వయసున్న బాలురు, బాలికలకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను ఒక పండుగ వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో నిర్వహించాలని పేర్కొన్నారు. ఇందులో త్రీ కే మారథాన్, యోగా, టెన్నికాయిట్, ఇతర సంప్రదాయ క్రీడలను కూడా వీటితో పాటు నిర్వహించవచ్చునన్నారు. క్రీడా పోటీలలో పాల్గొని విజేతలైన వారికి నగదు బహుమతి ట్రోఫీ మెడల్ మరియు సర్టిఫికెట్ ప్రధానం చేయబడుతుందని తెలిపారు. ఈనెల 15న ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, 20న ఆన్లైన్ రిజిస్ట్రేషన్ మొదలవుతుందన్నారు. 21న గ్రామ వార్డు సచివాలయం మండల నియోజకవర్గ స్థాయిలలో కిట్లు పంపిణీ చేయాలన్నారు. 25 నుంచి వాలంటీర్లు ఇంటింటి సర్వే చేయాలన్నారు. తదుపరి డిసెంబర్ 15న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు మొదలవుతాయని పేర్కొన్నారు. సచివాలయం వారీగా 5 అంశాలలో నిర్వహించే క్రీడలకు మైదానాలను గుర్తించాలన్నారు. క్రీడా వస్తువులు, టీషర్ట్స్, క్యాప్ తదితరాలను సమకూర్చుకోవాలన్నారు. స్పోర్ట్స్ వాలంటీర్లు పీఈటీలు మరియు పీడీలు సమన్వయం చేయాలని సూచించారు. సచివాలయం వాలంటీరు పంచాయతీ సెక్రటరీ ఎంపీడీవో ఆర్డీవో తదితరులకు ఆయా స్థాయిలో నిర్దేశించిన విధులను బాధ్యతలను సమర్థవంతంగా అమలు పరచాలని ఆదేశించారు. అర్థం ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించే రోజులలో జిల్లాలో ఎవరైనా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఈవెంట్స్ మరియు క్రీడలలో పాల్గొని ఉంటే సదరు సమాచారం ప్రచారం నిర్వహించడంతోపాటు వారిని కార్యక్రమాలకు అతిథులుగా ఆహ్వానించాలన్నారు. క్రీడా శాఖ, విద్యాశాఖ, జిఎస్డబ్ల్యూ ఎస్ శాఖ ఈ కార్యక్రమంలో కీలక బాధ్యత నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలను సమన్వయంగా కృషి చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాయచోటి స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, డీఈఓ శ్రీరాం పురుషోత్తం, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ మనోహర్ రాజు, జిల్లా హెడ్ కోచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**(మొదటి పేజీ తరువాయి)**ఉపాధ్యాయుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గురుకులంలో పలువురు విద్యార్థులు క్రీడల్లో రాణించడాన్ని ప్రశంసించి వారిని ప్రోత్సహించాలని కోరారు. భవిష్యత్తులో గురుకులంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, విద్యా బోధనపై నిఘా పెంచి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడానికి కృషి చేయాలని ఇంచార్జ్ కృష్ణమూర్తిని ఆదేశించారు. ఆయన వెంట గురుకుల పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు ఉన్నారు.

# బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు..జగన్ విధ్వంసకుడు

**(మొదటి పేజీ తరువాయి)**విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

**ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం**

దేశానికే ఆదర్శప్రాయంగా ఉండేలా పులివెందులను తీర్చిదిద్దుతున్నందుకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని తులసిరెడ్డి అన్నారు. వేంపల్లె-రాయచోటి ప్రధాన రోడ్డు మీద ప్రయాణిస్తే అప్పుడు తెలుస్తుంది ఆదర్శమా? అధ్వానమా? అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. పులివెందుల మట్కా, జూదం, బెట్టింగ్ లకు, అరాచకాలకు, అసాంఘిక శక్తులకు ఆదర్శమని తులసిరెడ్డి అన్నారు. వేంపల్లె రోడ్లను, మురుగు నీటి కాలువలను పరిశీలిస్తే తన పాలనలో పులివెందుల ఎంత అధ్వానంగా ఉందో తెలుస్తోందన్నారు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు, జగన్ పర్యటన ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, గోపి, వేమయ్య, బద్రీ, వినయ్, రవి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలో ప్రశాంతి నగర్ సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్ సగబాల శివ కు శుక్రవారం మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు సీఎం రిలీఫ్ ఫండ్ 3 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది నెలల క్రితం ప్రమాదవశాత్తు గాయపడిన శివకు 3 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇవ్వడం ఒక గొప్ప వరమన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ ఇన్చార్జులు పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్ విజయకుమార్ నాయుడు, రవి, మండల మురళి, శ్రీరాములు, రాజేష్ నాయుడు, సంపత్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా యువనాయకులు నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో 10 వ రోజు శ్రీనివాస నగర్ నందు "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం.శ్రీనివాస నగర్ లో ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ జగన్ ప్రభుత్వం బస్సు చార్జీలను విపరీతంగా పెంచి ప్రజల మీద భారం మోపిందని చంద్రబాబు నాయుడు మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా టికెట్టు లేని ప్రయాణం చేపట్టారని రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు టప్పా మహబూబ్ బాషా,కరిముల్లా, షఫీ,గఫార్,ముస్తఫా,నజీర్,షుకూర్,ఖదీర్,హుస్సేన్ పీర్,ఇంజా లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**బీసీలు అభివృద్ధి చెందాలంటే అది తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బీసీ సాధికార సమితి సంక్షేమ సంఘం కన్వీనర్ తులసయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ఆర్ స్వగృహంలో బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల భరోసా బాట కార్యక్రమంలో ప్రతి గ్రామంలో చేపట్టాలని బీసీల ఐక్యతా వేదిక ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం బీసీలంతా కలిసికట్టుగా పోరాటం చేసి 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేస్తే బీసీలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శంకారపు జయరాం, సర్పంచ్‌లు లక్ష్మీ నారాయణ, కేషవయ్య,గంగయ్య, మాజీ ఎంపీటీసీ లు బీదగాని చిన్నగంగయ్య, చంద్రాయుడు, బీసీ నాయకులు రాఘవేంద్ర,తుమ్మల ఓబులేసు, రామకృష్ణ, ఈశ్వరయ్య నాయుడు,వేల్పుల చంద్ర, శ్రీరాములు,పసుపులేటి ఆంజనేయులు,సోము, రొండా చలపతి,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

**రాజుపాళెం మేజర్ న్యూస్:** వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి సాగునీరు అందించడంలో ఎమ్మెల్యే రాచమల్లు కృషి మరువలేనిదని ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిషత్ సభా భవనంలో నారాయణరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు రైతుల పడుతున్న కష్టాల గమనించి రాజుపాళెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ఎమ్మెల్యే సహకారంతో పాటు పడతామన్నారు చివరి ఆయకట్టు వరకు కూడా రైతులకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు చుక్క నీరు కూడా వృధా పోకుండా రైతులకు అందించాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందన్నారు బోరుబావులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు తెలిపారు పంట నమోదు చేసేటప్పుడు వ్యవసాయ శాఖ సిబ్బంది వంట సాగు చేసిన ప్రతి రైతు పేరును నమోదు చేయాలన్నారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు పాటుపడాలన్నారు ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షురాలు సుబ్బ



రత్నమ్మ ఎంపీడీవో వెంకటరెడ్డి డిప్యూటీ తాహశిల్దార్ సాయినాథ్ రెడ్డి ఇవోపి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్ మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణారెడ్డి ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ పోటీలు విజయవంతం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాల్లో నిర్వహించబడిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు విజయవంతమయ్యాయని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్, మండలాల కన్వీనర్లు ఖాసీం వల్లి, చంద్ర శేఖరాచారి, గురయ్య లు తెలిపారు. ఇందుకోసం తమ వంతు సహాయ సహకారాలు అందించిన అన్నిపాఠశాలల యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో నిలిచిన విద్యార్థులకు తిరిగి నవంబర్ 30వ తేదీనమండలస్థాయి పరీక్షలు ఉంటాయని, అందుకు విద్యార్థులను సన్నద్ధులను చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, జె.వి.వి.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కాశినాయనలో...

**కాశినాయన మేజర్ న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కాశి నాయన మండలంలో నిర్వహించబడిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు విజయవంతమ య్యాయని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్, మండలాల కన్వీనర్లు ఖాసీం వల్లి, చంద్ర శేఖరాచారి, గురయ్యలు తెలిపారు. ఇందుకోసం తమ వంతు సహాయ సహకారాలు అందించిన అన్నిపాఠశాలల యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో నిలిచిన విద్యార్థులకు తిరిగి నవంబర్ 30వ తేదీనమండలస్థాయి పరీక్షలు ఉంటాయని, అందుకు విద్యార్థులను సన్నద్ధులను చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, జె.వి.వి.నాయకులుతదితరులుపాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాల్లో నిర్వహించబడిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు విజయవంతమయ్యాయని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్ , మండలాల కన్వీనర్లు ఖాసీం వల్లి, చంద్ర శేఖరాచారి, గురయ్య లు తెలిపారు. ఇందుకోసం తమ వంతు సహాయ సహకారాలు అందించిన అన్నిపాఠశాలల యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో నిలిచిన విద్యార్థులకు తిరిగి నవంబర్ 30వ తేదీనమండలస్థాయి పరీక్షలు ఉంటాయని, అందుకు విద్యార్థులను సన్నద్ధులను చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో ఆయాపాఠశాలల పధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు,జె.వి.వి.నాయకులుతదితరులుపాల్గొన్నారు.

## భార్య భర్తలపై దాడి, కేసు నమోదు



**కలికిరి మేజర్ న్యూస్ :** భార్యాభర్తల పై వ్యక్తి దాడి చేసిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మధుసూదనాచారి తెలిపారు. పోలీసుల కథనం మేరకు భువనేశ్వరి, భర్త అశోక్ కుమార్‌తో తన పుట్టినిల్లు అయిన గుండ్లూరు గ్రామము, కొర్ణమిట్టపల్లికి వెళ్ళి, తిరిగి కుమారునితో కలిసి కలికిరికివారి మోటార్ సైకల్ పై వచ్చే క్రమములో, ఆమె అన్న గురునాధతో పాత గొడవలు వున్న,కొర్ణమిట్టపల్లికి చెందిన వినోధ్ కుమార్, వారిని కొర్ణమిట్టపల్లిలో అడ్డగించి, గురునాధకు మీరు సపోర్టుగా వచ్చారా అని నానా భూతులు తిడుతూ, రాయితో అశోక్ కుమార్ తలపై కొట్టి రక్త గాయము కలిగించగా, అడ్డుకో పోయిన భువనేశ్వరిని కాలితో తన్ని, కట్టి తీసుకొని తిరిగి అశోక్ కుమార్ పై విచక్షణా రహితముగా దాడి చేయగా, వారి అరుపులు విన్న గ్రామస్తులు వినోధ్ కుమార్ ను అడ్డుకొని భార్య, భర్తలను కాపాడినారని తెలిపారు. తరువాత గాయపడిన భార్య, భర్తలిరువురూ కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది, భార్య భువనేశ్వరి ఆసుపత్రి నుండి డిశ్చార్చి అయ్యి కలికిరి పోలీస్ స్టేషన్ కు వచ్చి జరిగిన దానిపై పిర్యాదు చెయ్యగా కలికిరి ఎస్ ఐ.రహీముల్లా ఆదేశాల మేరకు ఏ ఎస్ ఐ .మధుసూదనాచారి కేసు నమోదు చేసి, సంగటనా స్థలాన్ని పరిశీలించి, సాక్షులను విచారించి, ముద్దాయి వినోధ్ కుమార్ ను అదుపులోకి తీసుకొని, సెక్షన్ 41(ఏ )మేరకు అతనికి నోటీసు జారీ చేసి, కలికిరి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ జె .భాగ్యలత ఎదుట బైండ్ ఓవర్ చేపించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజల అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి

**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** ప్రజల అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారంసింహాద్రిపురం మండల కేంద్రంలో సచివాలయం నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం నందు సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో చంద్రబాబు నాయుడు అపద్దం పు హామీలను ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత హామీలు అమలుపరచడం లో ఘోరం గా విఫలం చెందాడు ముఖ్యమంత్రి శ్రీ వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత ఎన్నిక ల్లో ఇచ్చిన హామీలనే కాకుండా చెప్పని హామీలను కూడా అమలుచేయడం జరిగింది వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, వైయస్సార్ నేతన్న నేస్తం వైయస్సార్ కాపు నేస్తం పథకాలను అమలుచేయడమే కాకుండా అలాగే విద్య వైద్యం లో అమలుపరచడంలో విప్లపాత్వ కమైన సంస్కారనలు ప్రవేశ పెట్టి పిల్లల భవిష్యత్తు కోసరం ముందు తరాల వారికోసరం పని చేస్తున్న ఏకైనా ముఖ్యమంత్రి శ్రీ వై. యస్. జగన్ మోహన్ రెడ్డి వారు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస



రామమోహన్ రెడ్డి, మండల కన్వినర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ అరుణ, మండల జె ఎస్ సి కన్వినర్ భాస్కర్ రెడ్డి, వి. అరవింద నాథ రెడ్డి జి. మల్లికార్జున రెడ్డి, స్టేట్ డైరెక్ట్ కిషోర్, బి ఎన్ బ్రహ్మానంద రెడ్డి,సర్పంచ్ రామమోహన్, ఎం పి టి సి జాఫర్, గృహసారాదుల కన్వినర్లు మూళ్ళ బషీర్, మధుసూదన్ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, అన్నం సురేష్, ఖాదర్ వల్లి మండల వై ఎస్ ఆర్ సి పి నాయకులు, కార్యకర్తలు, గృహసారదులు, వాలంటీర్స్ లు పాల్గొనడం జరిగింది.

## మంగళ గౌరీ అమ్మవారికి పంచలోహ కిరీటం సమర్పణ



**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ మంగళగౌరీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి నాగ పడితో కూడిన పంచలోహ కిరీటంను భక్తుడు పుత్తా శివప్రసాద్ కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ. కుంకుమార్చన వంటి పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ఉభయ దాతలు పుత్తా యల్లయ్య, పద్మావతి గార్లకు అమ్మవారి ఆశీర్వాదం ఎల్లప్పుడు ఉండాలని ఆలయ పూజారి సాంబశివయ్య తెలిపారు. కొందరు మహిళా భక్తులు అమ్మ వారిని దర్శించుకొని కాయా, కర్పూరాలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఈ క్రాపింగ్ నమోదు చేయించుకున్న రైతులు ధ్రువీకరణ పత్రాన్ని పొందాలి

**రామాపురం, మేజర్‌న్యూస్:** రైతులు ఖరీఫ్ లో సాగుచేసిన పంటలను ఈ క్రాపింగ్ చేయించుకున్న రైతులు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల నుండి ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తెలిపారు. మండలంలోని నల్లగుట్టపల్లి రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను ఈ క్రాపింగ్ నమోదు చేయించుకొని ఆర్ బి కే సిబ్బంది నుండి ధ్రువీకరణ పత్రమును తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆర్.బి.కె లో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు బ్లాకులో ఎరువులు కొని నష్టపోకుండా ఉండాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
11 నవంబర్ 2023

## అర్టీపిపి పేరును డాక్టర్ ఎంవిఆర్ అర్టీపిపిగా మార్చడం సంతోషకరం

**-ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి రాజారాం**



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రాయలసీమ థర్మల్ పవర్‌ప్లాంట్ పేరును డాక్టర్ ఎంవిఆర్ అర్టీపిపి గా మార్చడం మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎంవి రమణారెడ్డి కుటుంబ సభ్యులకు సంతోష కరమని ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి, మాజీ ఉపమండలాధ్యక్షుడు మల్లెల రాజారామ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారి నివాసంలో శుక్రవారం ఉదయం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లాలో ఎర్రగుంట్ల మండలం కల్లమల్ల దగ్గర లో ఉన్న రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ పేరును ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల రమణారెడ్డి పేరుతో కలిపి డాక్టర్ ఎంవిఆర్ అర్టీపిపిగా నామకరణం చేయడం ఆనందకరమని, పేరు మార్పుపై జీఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రామచంద్రయ్య, రమేష్ యాదవ్, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, సహకరించిన అజయ్ కళ్లెం, ధనుంజయ రెడ్డి, తదితరులకు ఎంవిఆర్ కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు రాయలసీమ ప్రాంతం పైన ఎంవిఆర్ కు ఎంత ప్రేమో ఇక్కడి ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. రాయలసీమ అభివృద్ధికి, పరిశ్రమల స్థాపనకు ఎంవిఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ప్రచార రథంపై తిరుగుతూ పోరాడారని, ఇందుకు గాను అప్పటి ప్రభుత్వం కలమల్ల వద్ద అర్టీపిపి ఏర్పాటు చేసిందని వివరించారు. అర్టీపిపి ద్వారా ప్రత్యక్షంగా 3500 మందికి ఉపాధి, పరోక్షంగా ఫ్లయాష్ బ్రిక్స్ పరిశ్రమలు, ట్రాన్స్పోర్ట్ ద్వారా వందలాది మందికి తదితర ఉపాధి లభించిందని తెలిపారు. ప్రస్తుతం అర్టీపిపి కి ఎంవిఆర్ అర్టీపిపి గా నామకరణం చేయడం రాయలసీమ ప్రజలకు, ఉద్యమ కారులకు గర్వకారణం అన్నారు.

## బస్సుయాత్రకు తరలివచ్చిన వైసీపీ శ్రేణులు



**ములకలచెరువు ,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో శుక్రవారం సామాజిక సాధికార బస్సుయాత్రకు నియోజకవర్గంలోని తంబళ్లపల్లి, పెద్దమండెం,కురబలకోట, బి కొత్తకోట, పెద్ద తిప్ప సముద్రం మండలాల నుండి వైసీపీ నాయకులు తండోపతండాలుగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం అని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధి సంక్షేమాల గురించి పలువురు ఎమ్మెల్యేలు మంత్రులు ప్రసంగించారు. స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి కే.వి ఉషశ్రీ చరణ్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్,ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి సామాజిక సాధికార బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులం,మతం,పార్టీ చూడకుండా పేదలను అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, విద్యా వ్యవస్థను సమూలంగా మార్చివేసి పేద విద్యార్థులకు బట్టలు బ్యాగు పుస్తకాలు ట్యాబులు అందజేసి కార్పొరేట్ తరహాలో ఇంగ్లీష్ మీడియం విద్యా విధానాన్ని అందజేయడం జరుగుతుందని, ఇంతకుముందులా సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా ప్రజలు తిరిగేవారని ప్రస్తుతం వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని కొనియాడారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధికి సోపానాలు గ్రామ సచివాలయాలు

**చిన్నమండెం మేజర్ న్యూస్:**చిన్నమండెం మండలంలోని చిన్నమండెం2 చాకిబండ గ్రామ సచివాలయాల నూతన భవనాల ప్రారంభాలలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి తో కలసి పాల్గొన్నఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకంగా నిలుస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నమండెం 2 సచివాలయ నూతన భవన ప్రారంభ కార్యక్రమంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోంద న్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది , వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నిర్దేశిత సమయం కన్నా ముందుగానే ప్రజలకు సేవలు అందుతున్నాయన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి మాట్లాడుతూ సచివాలయాల్లో జవాబుదారితనం, పారదర్శకంగా సేవలు అందుతున్నాయన్నారు. మారుమూల గ్రామాలలోని సచివాలయాలకు సైతం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,వైసీపీ నాయకులు శివారెడ్డి, బాబు రెడ్డి,కోఆప్షన్ నెంబర్ గౌస్ సాబు,మండల ఉపాధ్యక్షుడు ఎజాష్ అలీ ఖాన్,సర్పంచు నజీర్ అహమ్మద్, జిల్లా విజిలెన్స్ కమిటీ నెంబర్ చుక్కా అంజనప్ప, ఎంపీటీసీలు రమేష్, శ్యామ్, వెంకటప్ప నాయుడు, రెడ్డెప్ప, రమణ,సర్పంచులు దామోదర్, జగన్నాథ్ రెడ్డి, ఆఫ్రోజ్,లోకేశ్వర్ రెడ్డి,వైసీపీ నాయకులు సాధిక్,సజాద్, ఖదీర్, బురన్ ఖాన్,జహీర్,శేషా రెడ్డి,జయశంకర్ రెడ్డి, చంద్ర పల్ రెడ్డి,సుదర్శన్ బాబు,నారాయనప్ప, సారుల్లా, సలీమ్,మురళి,రమణ సచివాలయ సిబ్బంది, గ్రామ వలేంటరీలు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు అడ్డగా మారిన పోరుమామిళ్ల

**- భూకబ్జాలపై ధర్మ యుద్ధం చేసిన వెంకట్ సుబ్బయ్య ఆచారి**




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**కడప జిల్లా పోరుమామిళ్ల మండలం భూకబ్జాలకు అడ్డగా మారింది మండలంలోని రంగసముద్రం గ్రామపంచాయతీ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 1090, 1094 లలో వెంకటసుబ్బయ్య ఆచారి కి రిజిస్టర్ అయిన 67 సెంట్ల భూమిని రంగసముద్రం పంచాయతీకి చెందిన రుద్రవరం రాము కబ్జా చేసి ఆక్రమించుకున్నాడని వెంకటసుబ్బయ్య ఆచారి లబోదిబో మంటూ తమ గోడును వెళ్లబుచ్చుకున్నాడు తమ భూమిని తమకు ఇవ్వమని అడగగా రుద్రవరం రాము బెదిరింపులకు దిగుతున్నాడని ఆచారి తమ ఆవేదనను తెలిపాడు అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినను తమకు న్యాయం జరగలేదని బోరున విలపించాడు ప్రత్యామ్నాయంగా ఏమి చేయని స్థితిలో దిక్కుతోచక చివరికి ధర్మ యుద్ధానికి దిగి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసే విధంగా బ్యానర్ తో పోరుమామిళ్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించాడు తమకు జరిగిన అన్యాయం వేరొకరికి జరగకూడదని ఆయన ముక్తకంఠంగా తెలిపాడు.

## దివ్యాంగుల ప్రధాన సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి



**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత ప్రభుత్వాలకు భిన్నంగా, నడవలేని వికలాంగులకు ప్రతి నియోజకవర్గానికి 10 చొప్పున 1750 త్రీవీలర్ స్కూటీలను , ప్రత్యేకంగా, ముఖ్యమంత్రి నియోజకవర్గం పులివెందులకు వంద త్రీవీలర్ స్కూటీలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాధ్యమైనంత తొందరగా రెండవ విడత స్కూటీలను పంపిణీ చేయాలని, డిసెంబర్ లో జగనన్న జన్మదిన కానుకగా, క్రిస్మస్ పులివెందుల పర్యటనలో దివ్యాంగులైన లబ్ధిదారులకు మంజూరైన త్రీవీలర్ స్కూటీలను తమ చేతులమీదుగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని, అలాగే "వైఎస్సార్ వికలాంగబంధు" పథకాన్ని ప్రవేశపెట్టి, నిరుద్యోగ దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించాలని, తీవ్ర వైకల్యం గల దివ్యాంగుల పెన్షన్ 5వేలకు పెంచాలని, పులివెందుల విజేత మానసిక వికలాంగుల మోడల్ పాఠశాల తరహాలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఒక స్పెషల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, దివ్యాంగులయిన చిన్నారులకు విద్యను అందిస్తున్న భవిత స్కూళ్లలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు స్టైపెండ్, హోమ్ బేస్డ్, ట్రాన్స్ పోర్ట్, ఎస్కార్ట్ అలవెన్స్ లను పెంపుదల చేయాలని, వారికి విద్యా బోధన చేస్తున్న ఐఈఆర్టీ రిసోర్స్ టీచర్లకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, మాజీ సైనికోద్యోగులకు కల్పించిన విధంగా, వికలాంగులకు కూడా ఇంటి పన్ను , ఆస్తిపన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని, వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్లకు విరివిగా నిధులు మంజూరు చేయాలని, వికలాంగులకు విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెంపుదల కొరకు ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగుల స్టడీ సర్కిల్, ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టిన రాష్ట్రంగా, దేశంలోనే, ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందని, దివ్యాంగుల ప్రధాన సమస్యలు పరిష్కరిస్తే, రాష్ట్రంలోని 30లక్షల మంది వికలాంగులు జగనన్న నాయకత్వానికే సంఘీభావం తెలుపుతారని, ఆదిశగా సత్వర చర్యలు తీసుకోవాలని, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి పులివెందుల పర్యటనలో భాగంగా శిల్పారామంలో జగన్మోహన్ రెడ్డిని కలిసిన వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, దివ్యాంగుల ప్రధాన సమస్యలను ప్రస్తావించి, వాటి పరిష్కార దిశగా ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి అవయవాలులేని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ప్రధాన సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వికలాంగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి, తోడ్పాటు నందించిన ఎంపీ అవినాష్ రెడ్డికి ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం జగన్ తోనే రాష్ట్ర భవిష్యత్తు

**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** రాబోయే ఎన్నికల నేపథ్యంలో అందరం సమిష్టిగా కృషి చేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం మరోసారి సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించుకుందామని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మెరుగు నాగార్జున, గుమ్మనూరు జయరాం, అన్నారు. శుక్రవారం పీటీఎంలోని కింగ్ కళ్యాణ మండపంలో మంత్రులతో పాటు తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, కుంభ రవిబాబు, మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుపరచిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం పెద్దతిప్ప సముద్రం మండల కేంద్రంలో సామాజిక సాధికార బస్సు యాత్రను మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రారంభించారు. ఈ బస్సు యాత్ర పెద్దతిప్ప సముద్రం నుంచి కుమ్మరపల్లి, మద్దయ్యగారిపల్లి, కమ్మవారిపల్లి, పులికల్లు, మీదుగా మొలకలచెరువుకు సాగింది. ఈ సందర్భంగా జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న, జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత చక్రవర్తి, వైస్ ఎంపీపీ శోభ శంకర్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ రవిచంద్ర రెడ్డి, సర్పంచులు తమక శంకర, సుబ్బిరెడ్డి, నాగరత్నమ్మ భాస్కర్ నాయుడు, శ్రీదేవి రామకృష్ణ, రహంతుల్లా, గిరీష్, బొక్కసం శివప్రసాద్, టి. సదుం ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రియాసత్ అలీఖాన్, ఎంపీటీసీలు కార్యం చంద్రశేఖర్, కేశవ, రవికుమార్, ఉత్తన్న, నాయకులు కొండా సిద్ధార్థ, కొట్టి మల్లికార్జున, ఏబి సికిందర్, సాదిక్ భాషా, చెట్లోళ్లపల్లి వెంకట్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేద్దాం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా శాఖా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు ఈనెల 14 వతేదీ నుండి గ్రంథాలయ వారోత్సవాలకు శ్రీకారం చుడుతున్నట్లు గ్రంథాలయ అధికారి జిలాని భాష తెలిపారు. శుక్రవారం ఈ విషయమై ఆయన గ్రంథాలయ వారోత్సవ కరపత్రాలను ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈఓ త్యాగరాజు లచే ఆవిష్కరించారు. ఈ వారోత్సవాలు 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని ఈ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వ, రంగవల్లులు, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహిస్తామని వారోత్సవాల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

# సాగైనా పంటలకు సాగునీరు అందిస్తున్నాం

పకృతి కరుణించకనే వర్షాభావం - మైలవరం కాలువ పరిశీలిన - బటన్ నొక్కితేనే పేదలకు ప్రయోజనం - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**రాజుపాళెంమేజర్ న్యూస్ :** పకృతి కరుణించక తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యాయని సాగైనా పంటలకు సాగునీరు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు శుక్రవారం రాజుపాళెం మండలంలోని మైలవరం రిజర్వాయర్ పరిధిలోని వెలవలి ,టంగుటూరు బ్రాంచ్ కాలువలను ఎమ్మెల్యే రాచమల్లు పరిశీలించారు అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ ప్రాంతంలో వర్షాలు లేక పోవడంతో సాగైనా పంటలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి అన్నారు ఎలాగైనా రైతులకు సాగునీరు అందించి సహాయపడాలని ఎన్నో దఫాలుగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇక్కడివర్షాభావపరిస్థితులను వివరించి సాగునీటి విడుదలకు మార్గం సుగమం చేశామన్నారు మైలవరం కాలువలో పేరుకు పోయిన జమ్మూ పూడికను తొలగించేందుకు కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయించి ఆ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు పకృతి కరుణించక వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని అయితే కొంతమంది అదే పనిగా ప్రభుత్వాన్ని ఇరిగేషన్ అధికారులను నిందించడం సరైంది కాదన్నారు వర్షాలు లేనప్పుడు రిజర్వాయర్లకు ఎక్కడి నుంచి నీరు చేరుతుందన్నారు ఉన్న సాగు నీటితోనే సాగైనా పంటలకు సాగునీరు అందిస్తామన్నారు రైతుల సాగునీటి కోసం అహర్నిశలు పాటుపడతాన న్నారు రాజుపాళెం ప్రొద్దుటూరు మండలాల పరిధిలోని రైతులు ఇబ్బందులు పడకుండా మైలవరం కాలువ ద్వారా వచ్చే సాగునీటిని చాపాడు కేసీ కాలువకు మళ్లించి ఆ రైతులకు కూడా సాగునీరు అందిం చేందుకు కృషి చేశామన్నారు గతంలో అధికారంలో ఉన్న వరద రాజుల రెడ్డి రైతుల కోసం ఏం చేశారని ఆయన ప్రశ్నించారు బటన్ నొక్కి వర్షాలు కురిపించమని హాస్యాస్పందంగా మాట్లా డుతున్నారని జగనన్న బటన్ నొక్కితేనే పేద ప్రజ లకు నేరుగా ప్రయోజనం చేకూరుతుంద న్నారు రైతులు పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న గొప్ప వ్యక్తిరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు సీఎం పై బురదజల్లే మాటలు మాట్లాడితే ఒప్పుకునేది లేదని ఎమ్మెల్యే రాచమల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు జి రెడ్డి అంజనికుమారికేసికెనాల్డిఈ బ్రహ్మారెడ్డి మైల వరం కాలువ ఈ అశ్విత నారాయణ ఏ ఈ లు జాన్సన్‌హనుమారెడ్డి లలిత ఆయా గ్రామాల వైసిపి నాయకులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు



# టిడిపి నాయకులు హౌస్ అరెస్ట్...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం సామాజిక సాధికార బస్సు యాత్ర భారీ బహిరంగ సభ జరుగుతున్న సందర్భంగా టిడిపి నాయకులు మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ, నాయకులు నాగరాజు, రామాంజులు, రెడ్డప్ప ను ముందస్తుగా సీఐ తమ్మిశెట్టి మధు ఎస్సై గాయత్రి ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వారిని హౌస్ అరెస్ట్ చేశారు.

# సిఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు (సర్పంచ్) - మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి - సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన



**వేంపల్లె మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు (సర్పంచ్) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 3వ సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన (ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. అలాగే సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సచివాల య పరిధిలో ఆయా పథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికీ సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ వినని.. చూడని విప్లవాత్మక పాలనతో సీఎం జగన్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రతి పౌరుడికి సంక్షేమ ఫలాలను అందజేశాం న్నారు. అలాగే ఎలాంటి అవినీతికి తావివ్వకుండా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో లబ్ధిదారని ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన అందిస్తున్న ఘనత సిఎంజగన్ దేనన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపాప్రభుత్వానికిరెండుకళ్లు లాంటివని పేర్కొన్నారు. గత పాలక ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపలేదని, సిఎం జగన్ ప్రజా సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పాలన అందిస్తున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వం ప్రజలకు మభ్యపెట్టి అనేక సంక్షేమ హామీలు చెప్పిందని, వాటిఅమలుకుగాలికి వదిలేసిన విష యాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వం గడిచిన నాలు గున్నరేళ్ల కాలం చెప్పిన హామీలన్ని నెరవేర్చడమే కాకుండా చెప్పని అనేక హామీలను కూడా అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు లబ్ధిపొందారని, తిరిగి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరుకుం టున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటి సిలు మణిగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, వార్డు సభ్యుడు మోహన్‌పవార్,సచివాలయకన్వీనర్‌బాబా ఫక్రుద్దీన్, గృహసారధులు రామ్మోహన్ రెడ్డి, గంగరావు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మా నమ్మకం నువ్వే జగన్ : మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** మా నమ్మకం నువ్వే జగన్ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావలంటే కార్యక్రమంలో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో మైత్రి లేఔట్ నందు గల ప్రశాంతి నగర్ సచివాలయం దగ్గర పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ కమలమ్మ, జేసీఎస్ ఇన్చార్జి పార్లపల్లి కిషోర్ ,చంద్రమౌళి ల వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చేకూరిన సంక్షేమ పథకాలు పట్టికను ప్రారంభించి వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలఫలాలనువివరిస్తూ లబ్ధిదారులు సంతృప్తిగా ఉన్నారా,లేదా అని అడిగి తెలుసుకున్నారు. గడప గడపలో సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నార న్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయాలన్నదే సీఎం జగనన్న లక్ష్యం అని అన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి కౌన్సిలర్ కోడి రమణ, పురుషోత్తం డేనియల్, లక్ష్మి భార్గవి చంద్రమౌళి, కో ఆప్షన్ చంద్రమౌళి,సచివాలయ వీఆర్వో, సచివాలయం కన్వీనర్లు, గృహసారథుల, సచివాలయంసిబ్బంది,గ్రామవాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు మస్తాన్ ,సిద్దయ్య, శ్రీరాములు, రవి, సంపత్, డ్వాక్రా ఆర్పి అరుణ, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ నాయకులకు కార్యకర్తలకు వెన్నంటి ఉంటా

– తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి



గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజవర్గం లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు వెన్నంటి ఉంటానని టిడిపి ఇన్చార్జి భూపాల్ రెడ్డి అన్నారు శుక్రవారం నియోజవర్గ పరిధిలోనిపెద్దముడియం మండలం మేడిదిన్నె గ్రామంలో పర్యటించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు వెన్నంటే ఉంటానన్నారు. పాత, కొత్త కలయికతో రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు నియోజకవర్గంలో ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని ఈ ఆదరణ ప్రజలపై నేను కూడా నమ్మకంగా పనిచేసే మీ ఆలనా పాలన చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శిరమణారెడ్డి, ఋషికేశవరెడ్డి, వెంకటేష్, పెద్దయ్య, సురేంద్రబాబు, పాపన్న, చిన్న పెద్దయ్య, నాగరాజు, శ్రీనివాసులు, గంగాదర్, చిన్న బాలు, రాముడు, పెద్ద గంగాధర్,సుబ్బారాయుడు,హరి ప్రసాద్,బోడెన్న చిన్నపశుపుల శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జున రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో అజయ్ రెడ్డి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు అనంతరాజుపేట గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి విచ్చేసారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహామండలీ చైర్మన్ సుకుమార్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్శ్రీముప్పాలహేమనవర్మ , ఎంపీడీఓ జాషువా, జడ్పీ టీసీ పాలెంకోట రత్నమ్మ, ఎంపీటీసీ బండారు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కారం కొరకే గడపగడపకు మన ప్రభుత్వం

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** “గడపగడపకు మన ప్రభుత్వం” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం పుల్లంపేట మండలం కోనేయగారిపల్లి మెయిన్ విలేజ్,హరిజనవాడ, అరుంధతివాడ ల నందు జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల నుంచి వస్తున్న విన్నతులను, సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తూ, పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడుపనులనుపరిశీలిస్తున్నప్రభుత్వవిప్,శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు విజయకుమార్ రెడ్డి,సర్పంచ్ పిచ్చిరెడ్డి,కామాక్షి,దండ్లోపల్లి మని, మల్లికార్జున్ రెడ్డి,స్టేట్ మాల వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,బికె మని,ఎంపీటీసీ మదన్,దుగ్గి సురేష్,చొక్కా రెడ్డి, సూరి బాబు,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, తాసిల్దార్ నరసింహాకుమార్ , ఎంపీడీవో రఘు,సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, మరియు ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న మళ్లీ వస్తేనే జనానికి సుఖసంతోషాలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** నవరత్న పథకాలు ద్వారా ప్రజలకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేద ప్రజలు సుఖసంతోషాలతో ఉండగలరని మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరు సచివాలయం 2 నందు'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సచివాలయ పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన ప్రచార బోర్డును వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల సచివాలయ గృహసారధుల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి లు ఆవిష్కరించారు .అనంతరం శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లా డుతూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కరోనా సమయంలో కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను యధావిధిగా అమలు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికె దక్కిందన్నారు.చేసిన అభివృద్ధి కార్యక్ర చూసి ప్రతి ఒక్కరూ మళ్ళీ సిఎం 'జగన్ అయ్యేందుకు కృషి చేయాలని నాగిరెడ్డి తెలిపారు. సెంటర్ నందు వైఎస్ఆర్ గ్రహం వద్ద వైకాపా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా, సర్పంచ్ చెన్నా రాయుడు, వైకాపా నాయకులు యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, వివి స్వామి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటర్స్, వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఎంతో అవసరం

**సిద్దవటం మేజర్న్యూస్ :** శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఎంతో అవసరమని పాఠశాలప్రధానోపాధ్యాయులు యస్.యం. డి. జాఫర్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సమీర్ బాషా తెలియజేశారు. మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11 వ ఏపీఎస్పీ బెటాలియన్లో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత 20 సంవత్సరాలుగా ప్రపంచంలో అనేక దేశాల్లో నవంబర్ 10న వరల్డ్ సైన్స్ డే గా జరుపుతున్నా యన్నారు. ఇది యునెస్కో కార్యక్రమ మన్నారు. శాంతియుత పరిస్థితుల కోసం, సుస్థిర అభివృద్ధి కోసం, సైన్స్ ఏ విధంగా ఉపయోగపడగలదో చూడటం దీనికి ఉన్న ఒక ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించడం కోసం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం, వాళ్లలోని ప్రతిభను గుర్తించడం కోసం జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు ఇటువంటి పోటీ పరీక్షలు నిర్వహించడం హర్షనీయ మన్నారు. మన స్కూళ్ళ లో కాలేజీల లో ఒక నాణ్యమైన సైన్స్ బోధన జరగాల్సి ఉంది సైన్స్ అంటేనే పరశీ లనలు, ప్రయోగాలు, కానీ నేడు సైన్స్ అంటేనే ర్యాంకులు, గ్రేడ్లు, మార్కులుగా మారిపోయింది. అందుకే మౌలిక పరిశోధనా రంగంలో వెనుక బడిపోయి ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా 11వ బెటాలియన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నునిర్వహించారు.దాదాపు130 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవగా ఇందులో విజేతలైన విద్యార్థులు నవంబర్ 30వ తేదీన జరిగే మండల స్థాయిచెకుముకిపరీక్షకుఅర్హత సాధిస్తార న్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ ముని రెడ్డి, సమీర్భాష,సిరాజుల్లా,పోతులూరయ్య, నరసింహులుసైన్సు ఉపాధ్యాయులు రవిశంకర్, రాజమ్మ, పరమేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మైనార్టీల పక్షపాతినని నిరూపించిన ఎమ్మెల్యే

## మైనార్టీ కన్వీనర్ అన్వర్ సాబ్ - షాదిఖానకు నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన మైనార్టీ సోదరులు

**చెన్నూరు మేజర్ న్యూస్:** కమలాపురం శాసనసభ సభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డికి మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధి మరోమారునిరూపితమైందని కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ సాబ్ అన్నారు.శుక్రవారం మండలంలోని వైసీపీ పార్టీ కార్యాల యంలో మైనార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి షాది ఖాన లేక మైనార్టీలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మైనార్టీల కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి మైనార్టీల స్కిల్ డెవలప్మెంట్ కోసం డిఎంఎఫ్ నిధుల క్రింద మండలంలోనిమైనారిటీలకు అండగా నిలబడుతూ నూతన షాది ఖానకు 50 లక్షల రూపాయలు నిధులువిడుదలచేయడమే కాక టెండర్లప్రక్రియ కూడా పూర్తిచేయడం జరిగిందన్నారు.త్వరలో నిర్మాణ పనులు కూడా ప్రారంభ మవుతాయని తెలిపారు.మండలంలోని మైనార్టీలకు అండగా నిలబడుతూ నూతన షాది ఖానాకు 50 లక్షలు కేటాయించి నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రానున్న ఎన్నికల్లో మైనార్టీ పక్షపాతి జగన్మోహన్ రెడ్డిని,ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చుకుంటా మన్నారు. మైనార్టీలకు అండగా నిలబడుతూ చిరస్థాయిగా నిలిచిపోయే షాదీ ఖానాకు ఎమ్మెల్యే రూపు దాల్చారని వారు హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం నూతన షాది ఖానా మం జూరు చేసి నిధులు విడుదల చేయడం మైనార్టీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు.నిధుల విడుదలకు కృషి చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి,ఎంపీ అవినాష్ రెడ్డి,ఎమ్మెల్యేరవీంద్రనాథ్రెడ్డికి చెన్నూరు మండల మైనార్టీల సోదరుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు.ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు సీనియర్ నాయకులు మునీర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరీం,కో ఆప్షన్ సభ్యుడు వారిష్,హస్రత్, ఉపసర్పంచ్ జుమాన్,ఎంపిటిసి సాదిక్,ఖరంతుళ్ల, చోట,మహమ్మద్,సయ్యద్ నూర్,పాల్గొన్నారు.



# ఆర్టిపికి డాక్టర్ ఎంవీఆర్ పేరు పెట్టడంపై హర్షం

## - ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్న్యూస్ :** రాయలసీమథర్మల్ పవర్ ప్రాజెక్టుకు రాయలసీమ ఉద్యమ నేత, కార్మిక నాయకులు , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి పేరు పెట్టడం పై ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం దువ్వూరులో నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 1985వసంవత్సరంలో 21 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంలో అప్పటి ప్రభుత్వాన్ని, డాక్టర్ఎం వి ఆర్ చేసిన డిమాండ్లలో భాగంగా ముద్దనూరు సమీపంలో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారని , 210 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తితో ప్రారంభమై,నేడు 1650 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తో థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నారని చెప్పారు. డాక్టర్ ఎం వి ఆర్ పేరు థర్మల్ పవర్ ప్రాజెక్టుకు పెడుతూ జీవో జారీ కి కృషి చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలకు, కృతజ్ఞతలుఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ద్వారా తెలుపుతున్నట్టు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏపీ రెడ్డి సంఘం రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులుయన్. వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు భూమిరెడ్డి పల్లె వెంకట శివారెడ్డి, రాజశేఖర్ రెడ్డి,చిన్న అంకిరెడ్డి,పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి మండలం రెడ్డివారి పల్లి లో గల తపస్య విద్యా సంస్థ నందు కరస్పాండెంట్స్ రామాంజులు మరియు శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామాంజులు మాట్లాడుతూ దీపావళి పర్వదినం గురించి వివరిస్తూ చెడుపై మంచి గెలిచిన రోజుగా దీపావళిని జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. తెలుగు ఉపాధ్యాయులు రెడ్డప్ప మాట్లాడుతూ దీపావళి పిల్లలందరికీ నచ్చిన పండుగని , దీపావళి అనగా దీపాల వరుస అని, పండుగ విశిష్టతను వివరించారు. ముఖ్యంగా ఈ పండుగ రోజున బాణాసంచా కాల్చేటప్పుడు విద్యార్థులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులందరూ కలిసి దీపాలను వెలిగించారు. విద్యార్థులతో కలిసి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ప్రేమలత, తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ అకౌంటింగ్ డే కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో, ప్రిన్సాల్ డాక్టర్ నరేష్ అధ్యక్షతన"ఇంటర్నేషనల్ అకౌంటింగ్ డే" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్మాట్లాడుతూకామర్స్ విద్యార్థులు అకౌంటింగ్ పితామహుడులూకా ఫాసియోలిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారుఅలాగే కామర్స్ అధ్యాపకురాలుశ్రీమతి పర్వీన్ మాట్లాడుతూ అకౌంటింగ్ డే యొక్క ప్రాముఖ్యతను అకౌంటింగ్ నియమాలను, అకౌంటింగ్ చదవడం వలన ఉద్యోగ అవకాశాల గురించి విధ్యార్థులకు వివరించారుఈ కార్యక్రమంలో అధ్యాపకులుడాక్టర్ సులోచన , శివారెడ్డి ,శ్రీధర్ మూర్తి , వెంకట రావు , కల్యాన్కుమార్ ,శ్రీనువాసులు , బాబు రవిచంద్ర ,నరసింహా రెడ్డి ,మల్లిఖార్జన ,సబిత , రవిచంద్ర , పిడి నరసింహా రెడ్డి విధ్యార్థులు పాల్గొన్నారు..

# పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు విజయవంతం

**కలసపాడు,మేజర్న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కలసపాడు,కాశినాయన, పోరుమామిళ్ల మండలాల్లో నిర్వహించబడిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు విజయవంతమయ్యాయని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్ , మండలాల కన్వీనర్లు ఖాసీం వల్లి, చంద్ర శేఖరాచారి, గురయ్య లు తెలిపారు. ఇందుకోసం తమ వంతు సహాయ సహకారాలుఅందించినఅన్నిపాఠశాలలయాజమాన్యాలప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠ శాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో నిలిచిన విద్యార్థు లకు తిరిగి నవంబర్30వతేదీనమండలస్థాయిపరీక్షలుఉంటాయని,అందుకు విద్యార్థులను సన్నద్ధులనుచేయాలనివారుకోరారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, కరస్పాండెంట్లు,ఉపాధ్యాయులు,జె.వి.వి.నాయకులు తదితరులుపాల్గొన్నారు.



# స్వచ్ఛ దీపావళి- శుభ దీపావళి కార్యక్రమం




**మైదుకూరులో మేజర్ న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారి అధ్యక్షతన స్వచ్ఛ దివాళి శుభదివళి అనే కార్యక్రమం పైన విద్యార్థులకు అవగాహన నిర్వహించారు.ప్రత్యేక ఆహ్వానితులు, మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన దివాళిని జరుపుకోవాలని చెడు పైన విజయం సాధించిన పండుగలో ప్రతి ఒక్కరు సుఖ



సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మనం జరుపుకునే ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో చిరు దివ్వలతో వెలగాలని కోరారు.తదనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీరంగ స్వామి విద్యార్థిని విద్యార్థులతో అధ్యాపకులతో మున్సిపల్ సిబ్బందితో స్వచ్ఛ దివాళి శుభ దివాళి ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ప్రోగ్రాంఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర మున్సిపల్ కార్యాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** స్వచ్ఛ దీవాలి- శుభ దీవాళి కార్యక్రమంలో భాగంగా ప్రశాంతి నగర్ సచివాలయం నందు దీపావళి దీపాల పండుగ అని ,గ్రీన్ క్రాకర్స్ వాడాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలని,సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడము అని, క్లీన్ అండ్ గ్రీన్ దీపావళి జరుపుకుంటామని, శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం చేయమని, పర్యావరణ అనుకూల స్థానిక ఉత్పత్తులు ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ %జ%. వరప్రసాద్ , వైస్ చైర్పర్సన్ హఫీజుల్లా, కమిషనర్ వివి నరసింహారెడ్డి , సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి , కౌన్సిల్లర్లు కమలమ్మ జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ భార్గవి, కౌన్సిలర్ కోడి రమణ . కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి,పురుషోత్తండేనియల్,సానిటరీ ఇన్స్పెక్టర్మురళీధర్,వైకాపానాయకులు మస్తాన్ సిద్దయ్య శ్రీరాములుమైత్రి లేఔట్ ప్రజలు , ఎస్హెచ్జి గ్రూప్ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



# ఆర్థిక సాయం అందచేత



**చెన్నూరు మేజర్ న్యూస్:** మండలంలోని స్థానిక సరస్వతి నగర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చింతల రాజ కుటుంబానికి వైఎస్ఆర్ ఆరోగ్య భీమా పథకం కింద లక్ష రూపాయలు ఆర్థిక సాయం మంజూరైనట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు.బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా పది వేలరూపాయలఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు చేసినట్లు తెలిపారు.ఎంపీపీ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు లేదా అనా రోగ్యంతో కుటుంబ యజ మానులు మృతి చెందిన కుటుంబాలకు వైఎస్ఆర్ ఆరోగ్యభీమాకొంత మేరకు చేయూతనిస్తుందన్నారు.సర్పంచ్ కళ్యాణ్, వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులుపేరుసోమలమునయ్య,వార్డుమెంబర్అన్నమయ్య,యువ నాయకులు సాయి పవన్ కుమార్ రెడ్డి(పండు) సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అందించిన సహాయాన్ని గుర్తించాలి

– పార్టీ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి..




**కమలాపురం మేజర్ న్యూస్ :** ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధికి కోసం వారికి అందించిన సహాయాన్ని గుర్తించాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, శుక్రవారం కమలాపురం మండల పరిధిలోని పొడదుర్తి గ్రామపంచాయతీ సచివాలయం వద్ద ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను పొడదుర్తి మెయిన్లోఎమ్మెల్యే ఎగురవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాదిరి కాకుండా జగన్ మోహన్ రెడ్డి సారిద్యంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలుఅందాయి అన్నారు, ఈ ప్రభుత్వం ద్వారా పెద్దఎత్తునప్రజలకుజరిగిన మేలును వివరించారు, ఒక పొడదుర్తి గ్రామపంచాయతీకి రూ 17 కోట్ల 79 లక్షల 699 రూపాయలు లబ్ధిచేకూరిందని ఎమ్మెల్యే తెలి పారు, మున్సి పల్ చైర్మన్ మార్పురి మేరీ, వైసిపి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోళ్ళ శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ఎన్. సి పుల్లారెడ్డి, ఎంపీపీ గండి భారతి, భాస్కర్ జెడ్పి టిసి సభ్యురాలు సుమిత్రరాజశేఖర్ రెడ్డి, మాజీసర్పంచ శ్రీరామ్ రమణ, కౌన్సిలర్ నిఖిల్ రెడ్డి మండల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి రమేష్ కుమార్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో, మేజర్న్యూస్ :** టిడిపినాయకులపైన,కార్యకర్తలపైన వైసిపి ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని రాయచోటి నియోజవర్గ టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగాతెలుగుదేశం పార్టీ నాయకులపైన అనేక అక్రమ కేసులు బనాయించి టిడిపి కేడర్ ను దెబ్బతీ యాలని అనేక ప్రయత్నాలు చేస్తోందన్నారు. వైసిపి పెట్టే అక్రమకేసులకుఇక్కడ ఎవ్వరూ భయపడేది లేదన్నారు.రాష్ట్రంలోవైసిపిప్రభుత్వం సాగిస్తున్న అవినీతిఅరాచకాలనురాష్ట్రప్రజలుగమనిస్తు న్నారని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా తమ ఓటుతో బుద్ది చెబుతారని హెచ్చరించారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే టిడిపి వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేస్తామని టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.ఈ అక్రమ కేసులపైన టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారని,ఎవరి మీద ఐతే అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెడుతున్నారో వారిని అన్ని రకాలుగా లోకేష్ బాబు ఆదుకుంటారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నేతల ఆగడాలకు ఇబ్బందులు పడుతున్న తెలుగు దేశం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కొండంత అండగా నిలబడుతుందన్నారు. అలాగే అక్రమ కేసులపై న్యాయపోరాటానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఆర్బికేలలో పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఏవో రమేష్

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోనీ మురారి చింతల, ఇప్పట్ల, ఆర్.బి., లలో ఖరీఫ్ 2023 సీజన్ లో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట నమోదు ధ్రువీకరణ (రసీదు) పత్రాలను రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు కూడా ధ్రువీకరణ పత్రాలు ( రశీదు) రూపంలో ఆర్బికే సిబ్బంది నుండీ పొందాలని తెలిపారు. రైతులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆర్బికె సిబ్బందికి సూచించారు..మండలంలో పంట నమోదు చేసుకున్న రైతులందరికీ కూడా పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు ఆర్బికే సిబ్బంది ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రం పొందిన రైతులకు పంటల బీమా,పంట నష్ట పరిహారం, రైతు భరోసా,పియం కిసాన్,సున్నా వడ్డీ పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు మొదలగు వాటిని పొందుటకు ఉపయో గకరంగా ఉంటుంది అని తెలిపారు.రైతులు ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా తాము పంట నమోదు చేసుకున్న వాటి వివరాలు తెలుసుకుని పంట నమోదు రసీదు పత్రం పొందాలని ఆయన తెలిపారు.రైతులు తమ పొలములో ఏయే పంటలు ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో పంట సాగు చేశారు, అలాగే వర్షాధార మాలేక,నీటి ఆధారమా,పంట నాటిన( లేదా) విత్తిన తేదీ,పంట రకాలు, ఖాతా నెంబరు,సర్వే నెంబరు,విస్తీర్ణం మొదలగు విషయాలన్నీ అందులో ఉంటాయని తెలిపారు. అలాగే ఆర్బికే సిబ్బంది అందరూ కూడా పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకు బాధ్యతగా పంట నమోదు పత్రాలను రైతులకు అందించా లనిసిబ్బందికి ఏవో సూచించారు. ఈ కార్యక్ర్మంలో ఆర్బికే సిబ్బంది గోపి, హరిసిల్ప,గ్రామ రైతులు పాల్గొన్నారు.





# 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

– గ్రంథాలయ అధికారి కె. శ్రీనివాసరావు

**దువ్వూరు, మేజర్న్యూస్ :** జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలను పాఠకులు, విద్యార్థులు విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి కె. శ్రీనివాసరావు కోరారు. ఆ మేరకు శుక్రవారం ఆయన దువ్వూరులోవిలేకరులతో మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం చిత్రలేఖనం, మ్యూజికల్ చేర్స్, లెమన్ స్పూన్, చందరంగం, సెమినార్లు, పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమ నాయకుల గురించి పోటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

# దీపావళి ప్రతిజ్ఞ చేయించిన చైర్మన్, కమిషనర్



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ భవన ప్రాంగణంలో పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బందితో మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి, కమిషన్ పగడాల జగన్నాథ్ లు స్వచ్ఛ దీపావళి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛమైన ఆరోగ్యవంతమైన నూతన నిర్మాణం కొరకు ఈ స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి ఉద్యమంలో నా వంతు కర్తవ్యం నిర్వహిస్తానని, పర్యావరణ అనుకూలమైన స్థానికంగా తయారు చేసిన మట్టి ప్రమిదలను, సహజసిద్ధమైన రంగులను ఉపయోగిస్తానని, దీపావళి రోజున నా ద్వారా ఏర్పడిన తడి,పొడి చెత్తను వేరు, వేరుగా మునిసిపల్ సిబ్బందికి అందించడం ద్వారా స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి మీకు అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో గంగిరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్ ,మెప్మా టిఎంసి నాగేంద్ర, సచివాలయల సిబ్బంది, మేప్మా ఆర్ పిలు,పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

**కడప సిటీ మేజర్న్యూస్** : గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ నందు హెచ్ఎం సత్య సుజాత చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి పిల్లలతో పరీక్ష ఆరంభించారు. ఆమె మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం జరిగే. చెకుముకి సైన్స్సంబరాలలోతమస్కూల్పిల్లలభాగస్వాములుఅవుతారని ఆమె వివరించారు. అట్లే జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి. బి రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది పిల్లలు. ఈ సంబరాల్లో పాల్గొంటారని తెలియజేశారు. కడప జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ సైన్స్ సంబరాలుజరుగుతాయని ఆయన సూచించారు. ఈ పాఠశాల స్థాయి తర్వాత నవంబర్30వతేదీన మండల స్థాయి జరుగుతుందనిఆయన అన్నారు. ముఖ్యంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం కాబట్టి ఈరోజే రాష్ట్రవ్యాప్తంగా సైన్సు సంబరాలుఆరంభించామనిఆయనతెలియజేశారు.కార్యక్రమంలో సైన్స్ టీచర్. రమేష్,ఇంగ్లీష్టీచర్. రూత్ఆరోగ్య మేరీ ,స్కూల్ సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.



## ఆంధ్ర ప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం తిప్పరెడ్డిపల్లి ఆదిరెడ్డిపల్లి గ్రామంలో అట్టహాసంగా ఎమ్మెల్యే రఘురామి రెడ్డి సర్పంచ్ బండి నాగేంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైదుకూరు నియోజవర్గ ఎమ్మెల్యే రఘురామి రెడ్డిమాట్లాడుతూ పంచాయతీకి సంబంధించి డి బిటినాన్ డిప్యూటీ పలు అభివృద్ధి పథకాల ద్వారా, దాదాపు 28కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి అభివృద్ధి పనులు ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని, ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల జే సి ఎస్ కన్వీనర్ బండి నాగేంద్ర ప్రసాద్ , ఎంపీపీ రఘు రామి రెడ్డి జడ్పీటీసీ సుబ్బారెడ్డి ,సిండికేట్ బ్యాంకు చైర్మన్ సుధాకర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు నరసింహ రెడ్డి ,సర్పంచ్ లు,ఎంపీటీసీలు ,ఎంపీడీఓ ఎక్స్ ఎంపీటీసీ నరసింహ రేషన్ డీలర్ లు,పార్టీ నాయకులు గృహసారథులు ,సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్‌లుఈ సమావేశం లో,పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

**కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.**

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ప్రజలకు సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వరరెడ్డి

**వల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలందరికీ ఉపయోగపడే సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వరరెడ్డి అన్నారు, రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వల్లూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం మండల పరిధిలోని కోట్లూరు పంచాయతీలో 120,121,122 బూతులలో ఇంటి ఇంటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీ చంద్రబాబుతోనే సాధ్యం అంటూ విశ్రుత ప్రచారం నిర్వహించారు, ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి నాయకులు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గెలిచిజగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో నష్టం చేకూర్చారని అన్నారు, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశంలోనే మన రాష్ట్రానికి మంచి పేరు ఉండేదని అన్నారు, వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై అరాచకాలు ఎక్కువయ్యాయని తెలిపారు, ప్రతి ఒక్కటి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు, ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తుకు సహకరించాలని అన్నారు,



రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు నాగసుబ్బారెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్,కడప పార్లమెంట్ టిడిపితెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దూరి సురేష్, మండల టీడీపీ బిసి నాయకులు ఓబులేష్ యాదవ్,టిడిపి నాయకులు రాఘవరెడ్డి, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, దివాకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మిరెడ్డి, లక్ష్మిరెడ్డి, కే శీను, రామసుబ్బయ్య, సుబ్బరాయుడు, సంటి ప్రణయ్, జగన్, మాధవరెడ్డి, మల్లికార్జునెడ్డి, రఘునాథరెడ్డి శివప్రసాద్ రెడ్డి, విజయ్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నవంబర్ 30న చలో విజయవాడ జయప్రదం చేయాలి : గోడపత్రాలు విడుదల..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** నవంబర్ 30వ తేదీన నిర్వ హించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి హరిబాబు తెలిపారు, శుక్రవారం కమలాపురం లోని స్థానిక మూడు రోడ్ల కూడాలి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలో విజయవాడ గోడపత్రాలను కమలాపురం నియోజకవర్గం అధ్యక్షులు చిన్న పాపిగల్ల చంద్రాయుడు ఆధ్వర్యంలో విడుదల చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా ఎస్సీలో ఒకే సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు పెద్దపీట వేషాయన్నారు విద్య ఉద్యోగ అవకాశాలలో కూడా మాదిగ దాని ఉప కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు ఈ లోటును పూడ్చేందుకు రాబోవు ఎన్నికలలో అన్ని పార్టీలు మాదిగ ఉప కులాలకు 21 అసెంబ్లీ నాలుగు పార్లమెంటు సీట్లు ఇచ్చే విధంగా చూడాలన్నారు ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా అనేక పోరాటాలు చేస్తున్నామని ప్రస్తుతం జరగబోవు పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోద తెలపాలన్నారు మాదిగ ఉపకులాలకు అన్ని యూనివర్సిటీలలో అన్యాయమే జరుగుతుందన్నారు ప్రత్యక్ష ఎన్నికలలో ధనం రాజ మేలుతున్న కార్పొరేట్ రాజకీయాలు నడుస్తున్న ప్రస్తుత పరిస్థితులలో ఆర్థికంగా బలం లేని మాదిగ రెల్లి కులస్తులను నామినేట్ కోటాలో ఎమ్మెల్సీ రాజ్యసభ స్థానాల్లో అవకాశం కల్పించాలన్నారు ఎస్సీ ఎస్టీలలో రిజర్వేషన్ ద్వారా ఎన్ని కులాల లబ్ది పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాయో తెలపాలన్నారు ఎస్సీ రిజర్వేషన్ ద్వారా మాదిగ కులానికి అన్ని రంగా లలో మేలు జరుగుతుందన్నారురిజర్వేషన్లతోనేఆర్థికరాజకీయ అభివృద్ధి జరుగుతుందన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిం చాలన్నారు గత 25 సంవత్సరాలుగా వర్గీకరణ గేయంగా ఏపీ ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందన్నారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలన్నారు ఈ శీతకాల పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టాలన్నారు ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అన్ని మాది వాడల నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివ, జిల్లా ఉప ఉపాధ్యక్షులు, రాములయ్య, జిల్లా కార్యదర్శి గంగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ సుబ్బరాయుడు వెంకటేష్ నాగార్జున మస్తానయ్య చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు..


సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# సీఎం జగన్, ఎమ్మెల్యే రవి రెడ్డికి కృతజ్ఞతలు

**కమలాపురం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చింతకొమ్మదిన్నె మండల ప్రచార కమిటీ చైర్మన్ ఎస్ మొహిద్దిన్ భాష, వైఎస్ఆర్సిపి మైనార్టీ కన్వీనర్ హజరత్ అలీ, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ సత్తార్, చైర్మన్ ఎస్ మొహిద్దిన్ భాష లు తెలిపారు. ఈ మేరకుశుక్రవారం కడప నగరంలోని జిల్లా వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారుమాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఏ రాజకీయ నాయకులు కూడా మా గురించి గానీ మా అవసరాల గురించి గానీ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మా సమస్యలు అయినటువంటి ఆజాద్ నగర్ లో షాదీ ఖానా, కబరస్తాన్ లు కావాలని కమలాపురం ఎమ్మెల్యే రవి రెడ్డిని కోరమన్నారు. ఆయన మా మనవి ఆలకించిన మాకు స్థలం ఏర్పాటు చేసి వాటిని నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేశారని ఆయనకు కృతజ్ఞతలుతెలిపారు. గత25 సంవత్సరాలుగా మైనార్టీ వారు మృతి చెందినట్లయితే కడప నగరంలోనికి తీసుకురావాల్సివచ్చేదన్నారు. అందుకు అనుగుణంగా మాకు ఇక్కడే షాదీ కాన కబరోస్తా ల కు సహాయం చేసిన మా నాయకులకు ఎల్లవేళలా మేము అండగా ఉంటామని మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని తెలిపారు. అలాగే మైనార్టీనాయకులుమిఠాయిలు పంచు కొని సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి సిరాజ్, షేక్ మహబూబ్ బాషా, జునైద్ అలీమ్ ఖాన్, మున్నాభాయ్, సయ్యద్ షామీర్, ఎస్. షావిలి, ఎస్ రఫీ, ఎస్ సద్దాం, ఎస్. అమీన్ పీర్, సర్దార్, సయ్యద్ మౌలాలి,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.





కడప మేజర్ న్యూస్ శ్రీ స్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా పులివెందుల నందు గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛంతో ఆత్మీయ స్వాగత సుమాంజలు తెలియజేస్తున్న జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు అన్నదానం



**పులివెందుల రూరల్ మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శివాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు తుమ్మ ఆర్ తుమ్మలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గజ్జల అనూష మహేశ్వర్ రెడ్డి కుమార్తె గంగా వర్థిక జన్మదిన సందర్భంగా దాదాపు 600 పైగా అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నా కుమార్తె పుట్టినరోజున ఏదో ఒక సేవ కార్యక్రమం చేస్తూ ఉంటామని ఇందులో భాగంగానే శుక్రవారం అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## 15న సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని జాతీయ ఉపాధిహామీ పనులకు సంబంధించి ఈనెల 15వ తేదీన సిద్దవటంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీపై బహిరంగ సమావేశం జరుగునున్నట్లు ఎంపీడీఓ జవహర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా, సిద్దవటం మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన పనులపై ఈనెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు 17వ విడత సామాజిక తనిఖీ జరుగుతుందన్నారు. ఈ సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలోఈనెల15వతేదీనసామాజికతనిఖీ ప్రజావేదికను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## అన్నమయ్య జిల్లా రాయల్ కాపునాడు అధ్యక్షుడిగాతోట కేదార్ నాథ్ రాయల్ నియామకం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తోట కేదార్ నాథ్ రాయల్ ని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల ఐక్య సంఘటన అన్నమయ్య జిల్లా రాయల్ కాపునాడు అధ్యక్షుడిగా నియమించడమైనది. కాపునాడు అభివృద్ధికి విద్యా, ఉద్యోగ, వ్యాపార, క్రీడా, సాంస్కృతిక తదితర రంగాలలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి,కులాల,అభివృద్ధికి, సంఘీ యులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందేటట్లుగా, మీ పరిధిలోని పార్లమెంట్ అసెంబ్లీ సెగ్మెంట్లు మండలస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని కాపునాడు అనుబంధ సంఘాలయిన మహిళకాపునాడు,యువకాపునాడు,కాపునాడు మీడియా కో-అరి నేటర్ల నియమకంలో స్థానిక కాపు సంఘీయులకు కులధ్రువీకరణ పత్రాలను అందిచడంలో మండల రెవిన్యూ ఆఫీసు (యం.ఆర్.ఓ.) వారికి సహాయకారిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను పొందేలాగా సలహాలు సూచనలు ఇవ్వడంతోపాటు, సమైక్య కాపు నినాదంతో వారి అభివృద్ధికి కృషి చేస్తారు.

## గాజాపై యుద్ధాన్ని వెంటనే ఆపండి: బి. కొత్తకోటలో కొవ్వొత్తుల ప్రదర్శన...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** గత నెల రోజులుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ నిర్వహిస్తున్న మారణకాండకు వ్యతిరేకంగా, రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపుమేరకు, పాలస్తీనాకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా, సిపిఐ బి. కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో, శుక్రవారం సాయంత్రం స్థానిక జ్యోతి చౌక్ నందు కొవ్వొత్తులను వెలిగించి చేతపట్టుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, పాలస్తీనాకు మాతృ భూమిని ఇవ్వాలని, ఐక్యరాజ్యసమితి కలుగజేసుకొని ఇరు దేశాల మధ్య శాంతిని నెలకొల్పాలని,అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేశారు.ఇజ్రాయిల్ దాడులలో ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనా పౌరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, మైనార్టీ నాయకులు హస్సేన్ ఖాన్ మాట్లాడుతూ గత నెల రోజులుగా ఇజ్రాయిల్ పాలస్తీనా పై దారుణ మారుణ కాండ నిర్వహి స్తున్నదని,అందువల్ల గాజాలోని వేలాది మంది సామాన్య ప్రజలు మృత్యువాత పడుతు న్నారని,లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారని ఆవేదన చెందారు.ఈ గాజా దాడులను అమెరికా సామ్రాజ్య వాదం ఇజ్రాయిల్ ను వెన్నంటి ప్రోత్సహిస్తు న్నదని,అమెరికా ప్రోత్సాహంతో ఈ దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ తన వైఖరిని మార్చు కోకుండా ఉంటే ప్రపంచ మానవాళి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. ఏఐటియుసి నాయకులు బి.వేణుగోపాల్ రెడ్డి, జి.రఘు నాథ్, యస్.సలీం బాషా మాట్లా డుతూ ఇప్పటికైనా ఇజ్రాయిల్ పాలస్తీనా పై దాడులు మాని శాంతిని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. లేని ఎడల ప్రపం చంలోని శాంతికాముకులంతా ఇజ్రాయిల్ కి తగిన గుడిపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి, మైనార్టీ, ఎమ్మార్పీయస్ తదితర నాయకులు భవాని వెంకటేష్, ఎం.అష్రఫ్అల్లి, యస్.తంబయ్యశెట్టి,డి. చిన్న రెడ్డెప్ప,జవహర్ బాబు, ఎమ్.గంగులప్ప, ఎం.డి.షఫీ, నారాయణస్వామి రామాంజి, దుమ్ము. బాబు, మంజునాథ్, కే.ఏ.సోమశేఖర్, మోదీన్, రియాజ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభ్యర్థిత్వంపై తొలిగిన ఉత్కంఠ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొజ్జ రోషన్నను ప్రకటించడం జరిగిందని పోరుమామిళ్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన తెలిపారు గత కొద్దిరోజుల నుండి బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో నాయకులు సందిగ్ధంలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే నియోజకవర్గ అభ్యర్థిగా బొజ్జ రోషన్నను ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ నాయకుల్లో ఉత్కంఠ వీడింది ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు ఇమామ్ హుస్సేన్ మండల తెలుగు యువత అధ్యక్షుడు సీత బాలాజీ అధికారి రాజా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 124వ రోజు దిగ్విజయంగా కొనసాగుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** రాజంపేట పట్టణం బలిజిపల్లి, నూనే వారిపల్లి ,గ్రామంలో జనసేన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకట రమణ ఆధ్వర్యంలో ఈరోజు 124వ రోజు పవనన్న ప్రజా బాటకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలిశెట్టి జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పంతులు చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేతకు పవన్ కళ్యాణ్ కు ఓట్లు వేసి జనసేన పార్టీని అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు గుండా రాజకీయాలు దోపిడీలు చేస్తూ వైకాపా పాలన కొనసాగుతుందని తెలిపారు ఎదురు తిరిగిన వారిపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని నానా రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని వివరించారు.ఈసారి మళ్లీ జగనే అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బతకలేరని వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్య ఆచారి , గోపి,నారా కిషోర్ ,చౌడయ్య, జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి ,తదితరులు పాల్గొన్నారు

## జానపద కళలకు వన్నె తేవాలి



**కలసపాడు మేజర్ న్యూస్ :** రాయలసీమ జానపద కళలకు వన్నె తీసుకురావాలని సిపి బ్రౌన్ గ్రంథాలయ పర్యవేక్షకులు రామాంప్రసాద్రెడ్డి తెలిపారు. శుక్రవారం కడప పట్టణంలోని సి పి బ్రౌన్ 225 జయంతి ఉత్సవాల సందర్భంగా, కలసపాడు మండలం లింగారెడ్డి పల్లె గ్రామ మురళీకృష్ణ కోలాట బృందమచే రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన ఎస్ భజన పుల్లయ్య మరియు వారి అల్లుడు ప్రసాద్, శిష్యుడు బాల గురయ్య, నంది అవార్డు గ్రహీత కీబోర్డ్ గంగాధర్ సారథ్యంలో జడ కోలాటాన్ని చాలా చక్కగా ఆనందింప చేసే విధంగా తనదైన శైలిలో గేయాలు పాడి అందరినీ ఆనందింపజేశారు . అనంతరం కర్ర సాము, తోలుబొమ్మలాట ఇలా సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో యోగివేమన, మరియు ఎస్ వి యూనివర్సిటీ అధికారులు, మరియు తెలుగు భాష సాహిత్య పండితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి హై స్కూల్ నందు ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు




**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలకేంద్రమైన సిద్దవటం బ్రాహ్మణ వీధి నందు ఉన్న సాయి హై స్కూల్ నందు ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పూర్వం నరకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడని అతని బారి నుంచి ప్రజలను విడిపించడానికి శ్రీకృష్ణుడు మరియు సత్యభామ ఇద్దరు నరకాసురుడితో యుద్ధం చేసి వాడిని సంహరించడం ద్వారా అక్కడున్న ప్రజలు ఎంతో సంతోషంగా ఈ వేడుకను జరుపుకోవడం జరుగుతుందన్నారు. అంటే చెడు నుండి మంచి ఎప్పుడైనా విజయాన్ని సాధిస్తుందని దీని అర్థమన్నారు. కాబట్టి పిల్లలైన మీరు కూడా ఎప్పుడూ మంచి నడవడికను అలవాటు చేసుకోవాలి కానీ చెడు నడవడికను అలవాటు చేసుకుంటే ఎప్పటికైనా అపజయాన్ని పొందుతారు. కాబట్టి చెడు పైన మంచి విజయానికి గుర్తుగా ఈ వేడుకను ప్రతి సంవత్సరం మనము గుర్తు చేసుకుంటూ జరుపుకోవడం జరుగుతుందన్నారు. టపాసులు కాల్చేటప్పుడు పిల్లలందరూ తీసుకోవలసిన జాగ్రత్తలను చక్కగా వివరించడం జరిగిందన్నారు. అలాగే సిద్ధవట గ్రామ ప్రజలకు పిల్లల తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. చివరగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను అలరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ సంతోషంగా టపాసులు పేల్చి ఈ వేడుకను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రేవతి దేవి మరియు ఉపాధ్యాయ బృందం, పిల్లలు,వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా సమస్యలు పట్టించుకొని ప్రభుత్వంపై సిపిఎం ముళ్లకర్రాలాగా పనిచేస్తుంది

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు )జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ సిపిఎం నాయకులు సంయుక్తంగా శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2023 నవంబర్ 15వ తేదీన చలో విజయవాడ కార్యక్ర మాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, లక్ష మందితో ప్రజాప్రదర్శన బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలీస్ బ్యూరో సభ్యులు జీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఎంఏ గఫూర్ అవుతారన్నారు. ఈ బహిరంగ సభలో ప్రధానంగా సిపిఎం ప్రజల ముందు తెలుపుతున్నాను రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రాష్ట్ర అసమానతలు లేని అభివృద్ధికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ద్రోహాలను ప్రజల ముందు వెల్లడిస్తామన్నారు. రెండవది 2014 రాష్ట్ర విభజన చట్టం, అమలు నోచుకుని ప్రత్యేక హెూదా, రాష్ట్రానికి ఇస్తానున్న కేంద్ర ప్రభుత్వ సంస్థలు 42 ఇవ్వకపోవడం, రాజధాని నిర్మాణ కి రాష్ట్ర లోటు బడ్జెట్ కు యువకపోవడంపై పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి పట్టించుకోకపోవడంపై కడప ను కేంద్ర ప్రభుత్వం నిర్మాణ సంస్థ సెల్ ఆధ్వర్యంలో నిర్మిస్తానని రాష్ట్రపతి సాక్షిగా పార్లమెంట్ ఆమోదించి కుంటి సాగులో చెప్పే నిర్మించకపోవడంపై, వెనుకబడిన ప్రాంతాల్లో నాకు ఇస్తామని ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇవ్వకపోవడంపై, ప్రజలకు నిజాలు సత్యాలు వాస్తవాలు చెప్పి చైతన్యవంతులను చేస్తామన్నారు. మూడవది రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి అంటే బటన్ నొక్కడం నవరత్నాలేనని బ్రౌన్ పెడతా ఉందని నూటికి 65% జీవించే గ్రామీణ అభివృద్ధికి, గ్రామీణ మహిళా ప్రధాన జీవనాధారం పాడి పరిశ్రమ వ్యవసాయం అభివృద్ధి ప్రధానమైనదని, దాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. జిల్లా నుంచి యువతీ యువకులు ప్రజారక్షణభేరి బహిరంగ సభకు తరలి వెళ్తున్నారని రాష్ట్రంలోని పాలక ప్రతిపక్ష పార్టీలు బిజెపి దోస్తీ బీజేపీతో సెకండ్ మానుకోకపోతే రెండు పార్టీల పరిస్థితి అధోగతని ఆయన అన్నారు. సిపిఎం ఓట్లు పోరాటానికి మిగతా పార్టీల కు వేసే ఓట్లు అవకాశవాదానికి ఉపయోగ పడతాయన్నారు. బిజెపిపై చిత్తశుద్ధితో పోరాడే వారందరితో సిపిఎం కలిసి పనిచేస్తుందని, సిపిఎం సహకారం ఉంటుందని వారు వెల్లడించారు. బిజెపికి వైసిపి, టిడిపిలు సెకండ్ ఇస్తే బిజెపి వైసిపి వారికి భవిష్యత్తులో శివసేనకు గతంలో ఇచ్చిన లాగే హ్యాండ్ ఇస్తుందని హెచ్చరించారు.

# నా సమస్యను పరిష్కరించి నాకు న్యాయం చేయండి



బాధితుడు కాలా వీరబ్రహ్మాం..

**కడప మేజర్ న్యూస్ :** నా భూమిని సర్వే చేయించి,నాకు సర్వే రిపోర్టు ఇవ్వాలని తనకు న్యాయం చేయాలని కాల వీరబ్రహ్మాం కలెక్టర్ ను కోరారు. ఆయన తెలిపిన కథనం మేరకు కడప జిల్లా కాజీపేట మండలం అప్పనపల్లి పంచాయతీ రంగాపురం గ్రామానికి చెందిన కాల వీరబ్రహ్మాం కు పత్తూరు రెవెన్యూ పొలంలో 1142/1 సర్వే నెంబర్లు 40 సెంట్లు విస్తీర్ణం స్థలం ఉన్నది.చలానా కట్టి సర్వే చేయమని ఆరు నెలలు పూర్తి అయినా కూడా సర్వే చేయించకుండా ఇబ్బంది పెడుతున్నారు. స్పందన లో మూడుసార్లు పిటిషన్ పెట్టినప్పటికీ, స్పందన పిటిషన్ క్లోజ్ చేయడమే తప్ప తన సమస్య పరిష్కారం కాలేదని వీరబ్రహ్మాం ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే చేసి విస్తీర్ణం చూపమంటే తనపైనే రిటర్న్ కంప్లైంట్ పెట్టి, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తనను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కనుక వెంటనే కలెక్టర్ చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు

# ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని జీబీ నగర్ కాలనీలో సిపిఎం ఆఫీసు నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో "చలో విజయవాడ గోడపత్రాలు" విడుదల చేయడం జరిగిందిదేశంలో రాష్ట్రంలో బిజెపి వైసిపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ అసమానతలు లేని అభివృద్ధి కావాలి అంటూ లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసంసిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నబస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో జరుగుతుందన్నారు బస్సు యాత్ర ముగింపు బహిరంగ సభ ఈనెల 15న విజయవాడలో జరగనున్నదని ఈ బహిరంగ సభకు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలంటూ సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్.భైరవ ప్రసాద్ కోరారుశుక్రవారం జీబీనగర్ నందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభ గోడ పత్రాలు, స్టిక్కర్లు, కరపత్రాలు, విడుదల చేశారు అనంతరం సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవప్ర సాదు మాట్లాడుతూ బిజెపి పరిపాలన మొత్తం అస్తవ్యస్తంగా తయారైందని బిజెపి బుల్డోజర్ రాజకీయాలతో అన్నదమ్ముల్ల సమైక్యంగా మెలగ వలసిన ప్రజల మధ్య విద్వేషాలు రాజేస్తుందని బిజెపి పాలనలో మైనార్టీ ప్రజలకు భద్రత లేకుండా పోతుందని,స్త్రీలను నడిరోడ్డు మీద నగ్నంగా ఊరేగించిన అదేదో ఘనకార్యం ఉన్నట్లు మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు, కోట్లాదిమంది కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను తెచ్చిందని నరేంద్ర మోడీ పాలనలో దేశంలోనిఅన్నివర్గాలప్రజలుఅష్ట కష్టాలు పడుతు న్నారని వారు ఆరోపించారు,ఈ బహిరంగ సభ కార్యక్రమానికి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పోలీట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్బివిరాఘవులుహాజరుకానున్నరని ప్రజలం దరూ వేలాదిగా పాల్గొని బహిరంగ సభ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బీబి రవి,మాబు, పార్టీ సభ్యులు ప్రకాశం, వెంకట లక్ష్మమ్మ,మరియమ్మఓబులమ్మ,పాల్గొన్నారు

# పీలేరులో 'రౌద్రముఖి' లఘు చిత్ర నిర్మాణం ప్రారంభం



**పీలేరు మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ సురేష్ ప్రొడక్షన్స్ బ్యానరులో రచయిత ఆనంద్ అందించిన స్క్రిప్ట్ తో సుహేల్ డిఓపి, దర్శకుడిగా 'రౌద్రముఖి' లఘు చిత్ర నిర్మాణం ప్రారంభించినట్లు నిర్మాత సురేష్ తెలిపారు. శుక్రవారం పీలేరు కోటపల్లి లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చిత్ర నిర్మాణానికి ముందు పూజా కార్యక్రమాలు జరిగాయి. మూఢనమ్మకాలు ఎలాంటి దుష్పరిమానాలకు దారితీస్తాయి అన్న బ్యాక్ డ్రాప్ తో ఈ లఘు చిత్రం నిర్వహిస్తున్నట్లు దర్శక, నిర్మాతలు తెలిపారు. తలకోన, దేవరకొండ, పీలేరు పరిసర ప్రాంతాల్లో రెండు షెడ్యూళ్ళలో చిత్ర నిర్మాణం జరగనుందన్నారు. ఈ లఘు చిత్రంలో ప్రధాన పాత్రల్లో 'ఆల్ ది బెస్ట్' ఖాదర్ బాష, సురేష్, మల్లి, బాబ్జాన్, రాజు, మహేష్, అమ్ములు, సాక్షి, నాజర్, ప్రభ, బాలనాటి ఆరాధ్య, తరిగొండ రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# బాధ్యతలను స్వీకరించిన డిపిఓ



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యాలయం ముందు నూతన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోటౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గాఉన్నశారదప్రమోషన్‌మీదబదిలీపైయర్రగుంట్ల నగర పంచాయతీకార్యాలయంమందుటౌన్‌ప్లానర్‌గాశుక్రవారంబాధ్యతలుచేపట్టారు. అనంతరంకమిషనర్‌పగడాలజగన్నాథ్‌నుమర్యాదపూర్వకంగా కలిసి డీపీఓ...

# ఫైలేరియాసిస్ రక్త నమూనా సేకరణ




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ఫైలేరియాసిస్ (బోధవ్యాధి)పై జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో జరుగుతున్న రక్తనమూన సేకరణ లో బాగంగా కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.హనీఫ్ బాబ ఆధ్వర్యాన చన్నమరాజు పల్లె లో ఫైలేరియా రక్త నమూనా లను 500 మందికి సేకరించడమైనది. ఈ కార్య క్రమం లో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ సీహెచ్ఓ గంగాధర్ హెల్త్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ చంద్రశేఖర్ ఆరోగ్య కార్యకర్త యశోద ఆశ కార్యకర్త బిందు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకి అంతరాయం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నేడు 33/11కె వి లైన్స్‌కి సమీపంలో ఉన్నటువంటిచెట్లుతొలగించేకార్యక్రమంమరమత్తులు చేయదలచాము. కావున రాజంపేట టౌన్ , 33/11 కేవీ,బ్రాహ్మణ పల్లి, తాళ్ళపాక, కొండ్లో పల్లి, పి వి జీ పల్లి, దొండ్లో పల్లి, రెడ్డి పల్లి, వత్తలూరు, బావికాడ పల్లి, కొండూరు, పెనగలురు, బెస్టపల్లి, టి. జీ. పల్లి, మందరం సబ్ స్టేషన్ మరియు వీటి పరిది లో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 09.00 నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకులి నిలిపివేయబడును.కనుకవినియోగదారులువిద్యుత్ సంస్థకు సహకరించాలని డివిజనల్ ఇంజనీర్ సురేంద్ర ఒక ప్రకటన లో తెలియ జేశారు.

# బీఎస్పీ కార్యకర్తల సమావేశం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ బద్వేల్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండలం స్థానిక బిఎస్పి కార్యాలయం నందు జరిగిన కార్యకర్తల సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు గౌస్ పీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇంచార్జి సగిలి గుర్రప్ప జిల్లా అధ్యక్షులు డిఎస్ జయరాం జిల్లా ఉపాధ్యక్షులు బాలచంద్ర హాజరై ఈ సందర్భంగా సగిలి గురప్ప మాట్లాడుతూ నియోజవర్గ కమిటీ మరియు మండల కమిటీలను పటిష్టం చేయాలని బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని రానున్న ఎన్నికలలో బీఎస్పీ సత్తా చాటాలంటే బూతు కమిటీ నాయకులను ప్రతి బూతు నుండి తయారు చేసుకోవాలని ప్రతి రోజు జనాల్లో ఉండి వారి సమస్యలను కనుగొని వాటి పరిష్కారం కై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే చత్రపతి సాహు మహారాజ్ నారాయణ గురు కెరియర్ ఇవి రామస్వామి నాయకర్ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాన్యశ్రీ కాన్సిరాం గార్లను అధ్యాయం చేయాలని వారి చరిత్ర ఆధారంగా బీఎస్పీ నేడు మూడో అతిపెద్ద జాతీయ పార్టీగా అవతరించిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పల్లె పల్లెకు వెళ్లి బహుజన సమాజ్ పార్టీ యొక్క ఆశయాలను తెలియజేసి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేసి సమాజంలో ఉన్నటువంటి ఆర్థిక అసమానతలు తగ్గించాలని వారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పలుకురి ఏసోబు కార్యనిర్వాహక కార్యదర్శి రాజు పోరుమామిళ్ల మండల అధ్యక్షులు సురేష్ వినోద్ ఓబయ్య తదితర బీఎస్పీ కార్యకర్తలు హాజరైనారు

# 11న భారత రత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ గిరీష పి. ఎస్ ఆదేశాల మేరకు ఈ నెల 11న భారత రత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ ఇమ్రాన్ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలను రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాల్ నందు ఉ. 10:00 గంటలకు నిర్వహించబడు నన్నారు. జిల్లాలోనిఅధికారులు,అనధికారులు,ముస్లిం పెద్దలు విద్యావేత్తలు అందరూ ఈ కార్యక్రమములో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఏ ఎస్పీ ఎస్ఎంఎస్ కంపనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ కుటుంబ సభ్యులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం వేంపల్లి మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్నటువంటి హెలిప్యాడ్ వద్ద శుక్రవారం మాజీ ఏ ఎస్పీ ఎస్ఎంఎస్ కంపనీ సివిఓఖలీల్ సౌదాగర్ ఆయన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా వారు ముఖ్యమంత్రి నీ కలిసి పూల బుకె లు ,దుస్యలు వలతో సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిఖలీల్‌సౌదాగర్ కుటుంబ సభ్యుల సాయి రా ఖలీల్, వసీం ఖలీలు, హ్యారిష్ ల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు ఐదు నిమిషాల పాటు ఖలీల్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలపై ముచ్చటించారు. అనంతరం ముఖ్యమంత్రికి ఖలీల్ సౌదాగర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు



తిలక్ నగర్ లో టీడీపి కడప ఇంఛార్జి మాధవి రెడ్డి ఆధ్వర్యంలో టీడిపి లో చేరిన 50 ముస్లిం సోదరులు.పార్టీ కండువాలు కప్పి టీడిపి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి కడప టీడిపి ఇంఛార్జి మాధవి రెడ్డి. టీడిపి ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగింది. దుల్హాన్ స్కీం ఇచ్చి పేద ఆడబిడ్డలకు ఆదుకున్న ప్రభుత్వం టీడిపిధి...ఇమామ్, మౌజన్ లకు వేతానలు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడిది...మసీదులకు మరమ్మతులకు నిధులు కేటయి ంచిన ఏకైక టీడిపి ప్రభుత్వం.... హజ్ యాత్రికుల కోసం హజ్ భవన్ ఏర్పా టు చేసింది టీడిపి ప్రభుత్వం...టీడిపి ప్రభుత్వం నిర్మించారనే ఒకే ఒక కారణ ంతో హజ్ భవనం గాలికి వదిలేసింది వైసిపి ప్రభుత్వం....రంజాన్ పవిత్ర మాసంలో రంజాన్ తోఫా ముస్లింలకు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయు డుది...కడప అభివృద్ధిని గాలికి వదిలేసింది వైఎస్సార్సీపీ ప్రభుత్వం... నగరంలో ఎక్కడ చూసిన కబ్జాలు, భయబ్రాంతులకు గురి చేయడం, మైనింగ్, ఇసుక దాందలు తప్ప ఏమీ అభివృద్ధి లేదు...చంద్రబాబు నాయుడు పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయం.

## ఉత్సాహంగా చెకుముకి టాలెంట్ టెస్ట్



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో భాగంగా బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల నందు దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. అలాగే బద్వేలు, గోపవరం, అట్లూరు, బి. కోడూరు మండలాల్లోని హైస్కూల్లలో 8,9,10 తరగతుల విద్యార్థులు ఈ ప్రతిభా పాఠవ పరీక్షలు రాశారని జనవిజ్ఞాన వేదిక గౌరవ సలహాదారు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ఉపాధ్యక్షులు శివప్రసాద్ లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభా పాఠవ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలోని అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ బయట ప్రపంచానికి తెలుస్తుందని అలాగే సైన్స్ ప్రయోజనాలు సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఆలోచిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రామ్మోహన్ బాబు, రామకృష్ణ, రమేష్ రాజా, నరసింహారెడ్డి, తిరుపాలు, జాన్ వెస్లీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా గూటికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

### టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించిన మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెదేపా గూటికి చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి పి సుధాకర్ రెడ్డి .మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీపీ సుధాకర్ రెడ్డి మరియు అన్న కుమారుడు బీపీ శ్రీకాంత్ తో పాటు వారి అనుచర వర్గం భారీగా పార్టీ లో చేరారు. బీపీసుదాకర్ మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ పట్టుదల, అభివృద్ధి పైనేదృష్టిపెట్టీఉన్నవారుఅనిఇతరులకుమేలుచేసే వారు అని కొనియాడారు .పుట్టాసుధాకర్‌యాదవ్ మాట్లాడుతూబీపీసుధాకర్‌మళ్ళీసొంత గూటికి రావడం చాలా సంతోషం పార్టీ వారికి సముచిత స్థానం ఇస్తామన్నారు.

# పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ,పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్

**వేముల మేజర్ న్యూస్:** పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ,పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ శుక్రవారం ఉదయం వేంపల్లి మండలం లోని స్థానిక ఇడుపులపాయ లోని వ్యవసాయ క్షేత్రం నందు వేముల మండల సమావేశం లో వారు వినతి పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల జనాభా కలిగి ఉన్నాం అని కానీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయ లేదు అని కావున ఇప్పుడు అయిన ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి



అని కోరారు,అంతే కాకుండా చట్ట సభల్లో తమ కులం కి అవకాశం కల్పించాలి అని కోరారు,అలాగే తమ కులం జనాభా ఎక్కువ ఉన్న చోట కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలి అని కోరారు .అందుకు స్పందించిన సీఎం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాంఅనిరాబోయే కాలం లో చట్ట సభల్లోఅవకాశంకల్పిస్తాం అని అన్నారు. కమ్యూనిటీ భవనాలు కూడా ఏర్పాటు చేస్తాం అని అన్నారు. పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాంఅనిముఖ్యమంత్రివైఎస్‌జగన్ మోహన్‌రెడ్డిహామీఇవ్వడంతోరాష్ట్రవ్యాప్తంగా ఉన్నటు వంటి పట్రా కులస్థులు హర్షం వ్యక్తం చేశారు

## వాయు ధ్వని కాలుష్యంపై కళాజాత..

**వల్లూరు మేజర్ న్యూస్ :** గ్రీన్ దీపావళి అవగాహన సదస్సులో భాగంగా వాయు ధ్వని కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు నడుము బిగించాలని కళాజాత ద్వారా శుక్రవారం ప్రచారం నిర్వహించారు, మండల కేంద్రమైన వల్లూరులో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి శాఖ ఆధ్వర్యంలో కళాజాత జరిగింది, కళాజాత బృందం సభ్యులు వై వినోద్ కుమార్ ఎం మహేష్ వెంకటేష్ లు గ్రామ ప్రజలకు చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో మాటలు పాటలు ద్వారా కాలుష్య నియంత్రణ పై ప్రదర్శన ఇచ్చారు, దీపాలు పండుగను మోతతో కాకుండా వెలుగులో జరుపుకోవాలని ఈ కళాజాత ద్వారా పిలుపునిచ్చారు, వాయు కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడాలని సందేశం ఇచ్చారు..





# హార్సిలీహిల్స్ లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ...

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో విద్యార్థులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మదనపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల డాక్టర్ అనీబీసెంటు రేంజర్ టీం హార్సిలీహిల్స్ లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ సెంటర్ లో శకుంతలమ్మ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా హిల్స్ లోని గంగోత్రి దగ్గర ప్లాస్టిక్ శుభ్రం చేయటం, మొక్కలు నాటడం, వర్షాలు పడుతుండటం వలన విత్తన బంతులు చల్లడంతదితరకార్యక్రమాలుచేపట్టారు. ఈ సందర్భంగా శకుంతలమ్మ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌రేంజర్స్‌శాంతి ప్రచారకులుగా ప్రపంచ శాంతికి కృషిచేయాలనిపిలుపునిచ్చారు. రేంజర్ టీం లీడర్ జె. మోహన వల్లి , విద్యార్థులు పాల్గొన్నారు.



కడప మేజర్ న్యూస్ : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోతున్నారు ఇందులో భాగంగా వైఎస్ఆర్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ను వైఎస్ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ ,ఉపముఖ్యమంత్రి వర్యులు అంజాద్ భాష ,జిల్లా కలెక్టర్ విజయరామరాజు ,వేముల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కమలాపురంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కమలాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని సబ్స్టేషన్ల పరిధిలో నేడు రెండో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈ చాంద్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అన్నారు..

## నేడు విద్యుత్ అంతరాయం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** శనివారం పోరుమామిళ్ల నందు మరమ్మత్తులు కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు పోరుమామిళ్ల పట్టణం మరియు పరిసర గ్రామాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు దీనిని గమనించి సహకరించవలసిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు